


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 159 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## మారిషస్ మాజీ ప్రధాని అరెస్టు !



**మారిషస్ :** మరో సంచలనం చోటు చేసుకుంది. భారత్ కు సన్నిహిత దేశంగా పేరున్న మారిషస్ లో రాజకీయ కుటుంబాల్లో అత్యంత ప్రభావితం చేయగలిగిన రాజకీయ కుటుంబాల్లో ఒకటైన ప్రవింద్ ఫ్యామిలీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుమారు ఏడేళ్ల పాటు మారిషస్ ప్రధానిగా వ్యవహరించిన ప్రవింద జగన్నాథ్ ను ఆ దేశ పోలీసులు అరెస్టు చేశారు. ఆర్థిక నేరాల్లో ఆయన పాత్రపై లభించిన ఆధారాలతో ఆయన అరెస్టు

మిగతా 2

## కూటముల్లో 'మహా' గందరగోళం



### ఎవరు ఎటువైపో..?

**ముంబై :** ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధిం చాయి. ప్రభుత్వంలోనూ భాగ మయ్యాయి. అయితే, మహా రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు గందరగోళంగా మారాయి. పెద్ద రాష్ట్రం.. కీలక నగరాలు.. రెండు జాతీయ పార్టీలు.. నాలుగు ప్రాంతీయ పార్టీలు.. అన్నీ బలమైనవే.. బహుశా దేశంలో మరే రాష్ట్రంలోనూ పరిస్థితి మహారాష్ట్రలో కనిపిస్తుంటుంది. శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లు మూడేళ్లలో రెండు ముక్కలు కాగా

మిగతా 2

## హస్తినను కుదిపేసిన భూకంపం!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీని భూకంపం భయపెట్టింది. తెల్ల వారు జామున 5.30 నిమిషాలకు భూ ప్రకంపనలు రావడంతో నగర వాసులు హడలెత్తిపోయారు. భూమి లోపల నుంచి భారీ శబ్దాలు రావడంతో అంతా

మిగతా 2

### జగన్ అప్పులు
## లోకేశ్ లెక్కలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అప్పులు ఎంత అన్న చర్చే ఎక్కువగా జరుగుతోంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా, రాష్ట్రం 14 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని ప్రచారం చేసింది. ఇక అధికారంలోకి వచ్చాక ఆ లెక్కను కాస్త సవరించి చూపించింది. అయితే ఎన్నికల ప్రచారంలో చెప్పిన మొత్తం కన్నా, ప్రభుత్వం శ్వేతపత్రాల ద్వారా వెల్లడించిన అప్పుల మొత్తం తక్కువగా ఉండటంతో వైసీపీ ప్రతిదాడికి దిగింది. అయితే లెక్కల్లో చూపని

మిగతా 2

### ఐదుగురు వ్యక్తులు
## గంజాయితో అరెస్టు



3



### విద్యార్థులకు
### త్వరలోనే అకౌంట్లోకి 15 వేలు
# కూటమి తీపి కబురు

*ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు సీఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రభుత్వం.. త్వరలోనే మరో హామీని కూడా నిలబెట్టుకోనుందని తెలుస్తోంది. తల్లికి వందనం.. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టింది.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా దీన్ని అమలు చేయాలని చంద్రబాబు నాయుడు భావిస్తున్నారట. ఈ పథకం కింద బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000 అందిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంట్లో స్కూల్ కి వెళ్లే పిల్లలందరికీ రూ. 15000 అందించడం జరుగుతుందని.. పథకంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఇంట్లో ఉన్నా వారందరికీ ఈ రూ.15000 వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పథకం విద్యార్థుల కోసం వారి చదువుకు సహాయం చేయడమే కాకుండా వారి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే లక్ష్యంతో

మిగతా 2

### మమత కోటలో అరెస్సెస్
## హిందూత్వ నినాదం



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లో హిందూత్వ నినాదాన్ని బలంగా వినిపిస్తోంది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్). వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వ్యూహాత్మకంగానే ఆరెస్సెస్ సభలు సదస్సులు నిర్వహిస్తోంది. ఆదివారంలో ఈ సదస్సులు మొదలయ్యాయి. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ పశ్చిమ బెంగాల్ లోని బర్ధమాన్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో ఆయన నిర్వహించిన సమావేశంలో హిందూత్వ గురించి గట్టిగా చెప్పారు. హిందూత్వ అన్నేది భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. హిందూత్వ సహజ లక్షణం అందరినీ తనలో తీసుకోవడం అన్నారు. అలా ఇమడలేని వారు వేరేగా ఉంటారు. వారే ప్రత్యేక దేశం కోరుకుంటారు కోరుకుంటారు అని పాకిస్తాన్ గురించి పరోక్షంగా ప్రస్తావించారు. ఆరెస్సెస్ ఎపుడూ హిందూ సమాజం గురించి ఆలోచించడానికి కారణాలను ఆయన చెప్పారు. దేశంలో బాధ్యతాయుతమైన పాత్రను హిందూ సమాజం పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బాధ్యత కలిగిన సమాజం ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది హిందూ సమాజమే అని కితాబు ఇచ్చారు. కేవలం దేశంలోనే కాదు, ప్రపంచంలోని భిన్నత్వాన్ని కూడా హిందువులు చక్కగా అర్థం చేసుకుని తమ జీవనం సాగిస్తుంటారు అని భగవత్ అన్నారు. ఈ విధంగా హిందూత్వ గురించి భగవత్ చాలా గొప్పగా చెప్పారు. ఆయన పశ్చిమ బెంగాల్ లో పది రోజుల పాటు

మిగతా 2

## రాజా వారి అడ్డాలో రామకృష్ణ రాజకీయం..!



**తుని, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ కీలక నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా కోటకు బీటలు వారుతున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని తునిలో తనకు తిరుగులేదని.. మాజీ మంత్రి, టీడీపీ నేత.. యనమల సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో సహా పెకలించి వేశానని గతంలో చెప్పుకొన్న రాజా.. ఇప్పుడు చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడింది. ఇక, ఏమీ లేదు.. అంతా అయిపోయిందని భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా యనమల పుంజుకున్నారు. తన సత్తాను చాటు కుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు మునిసిపాలిటీలలో వైసీపీ కౌన్సిలర్లను కూటమి నాయకులు ఆకర్షించి.. తమవైపు తిప్పుకున్న చందంగానే తునిలోనూ యనమల చక్రం తిప్పారు. ప్రస్తుతం ఇక్కడ ఆయన కుమార్తె దివ్య ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రంలో 12 మునిసిపాలిటీలో దాదాపు అధికారాన్ని కైవసం చేసుకున్న టీడీపీ.. ఇక్కడకూడా త్వరలోనే

మిగతా 2

### టీడీపీలో చేరిన గైట్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ బత్తుల కిరణ్




3

## కేసీఆర్ నా హీరో.. తెలంగాణకూ : కేటీఆర్ భావోద్వేగ పోస్ట్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ అనే దశాబ్దాల కలను సాకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నేడు 72వ ఏట అడుగుపెట్టారు. 1954 ఫిబ్రవరి 17న పుట్టిన కేసీఆర్ 71 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1970ల చివర్లో స్వగ్రామం చింతమండక సొసైటీ నుంచి మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన దాకా అలుపెరగకుండా సాగింది. ఆపై ముఖ్యమంత్రిగా దాదాపు పదేళ్లు దిగ్విజయంగా నడిచింది. వరుసగా రెండుసార్లు విజయం సాధించాక మూడోసారీ గెలుపుపై విశ్వాసం కనబర్చినా ఆశలు నెరవేరలేదు. ప్రతిపక్ష నేతగా తగినంత బలం సాధించిన కేసీఆర్ అసెంబ్లీకి ఒక్కసారే హాజరయ్యారు. త్వరలో ప్రజాక్షేత్రంలోకి వస్తారని కథనాలు వినిపిస్తున్నాయి. ఇక అధికారం కోల్పోయాక జరుపుకొంటున్న రెండో పుట్టిన రోజున కేసీఆర్‌కు

మిగతా 2

## తమ్ముళ్ళకు బాబు బిగ్ టాస్క్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు జరిగి దాదాపుగా పది నెలలకు దగ్గర అవుతోంది. ఇపుడు ఏపీలో మరోసారి ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార టీడీపీ కూటమి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ సీట్లలో భారీ విజయం దక్కాలని బాబు ఆకాంక్షిస్తున్నారు. అంతే కాదు సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే అదిరిపోయే మెజారిటీలు రావాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. చంద్రబాబు క్రిష్ణా గోదావరి ఎమ్మెల్సీ, అలాగే గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో తమ్ముళ్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉన్నది కేవలం పది రోజుల కంటే తక్కువ సమయమే అని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం

మిగతా 2

## కేశినేని నాని నచ్చిన రూటు ?



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ వంటి ప్రతిష్టాత్మకమైన లోక్ సభ స్థానానికి రెండు సార్లు ఎంపీగా పనిచేయడం అంటే మామూలు విషయం కాదు. దానికి ఎంతో జనాదరణ బలమైన పార్టీ నేపథ్యం ఉండాలి. ఎందుకు అంటే విజయవాడ ఆషామాషీ నగరం కాదు, రాజకీయ చైతన్యం నిండుగా ఉన్న సిటీ. అంతే కాదు రాజకీయ రాజధానిగా పేరు. అటువంటి విజయవాడ నుంచి 2014, 2019లలో రెండు సార్లు ఎంపీగా గెలిచిన వారు కేశినేని నాని. ఆయన టీడీపీ నుంచి ఈ ఘన విజయం సాధించారు. ఆయనకు పార్టీ ఎంతో విలువ ఇచ్చింది. అయితే ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన ముగ్గురు

మిగతా 2

## భూమన, వైవీ సేఫ్ !
### వైసీపీ ముఖ్యనేతకు ముప్పు



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న కేసులో దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు కీలక ఆధారాలు సేకరించినట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులను అరెస్టు చేయగా, వారిలో రాష్ట్రానికి చెందిన వారు కానీ, తిరుమల ఆలయానికి సంబంధించి కానీ ఎవరూ లేరు. అయితే టీటీడీలో కీలకంగా పనిచేసిన ఓ అధికారితోపాటు వైసీపీకి చెందిన ఓ ముఖ్య నేతకు ఈ వ్యవహారంతో లింకు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఏ క్షణమైనా వారిని అరెస్టు చేస్తారంటూ చెబుతున్నారు. అంతేకాకుండా ఆ ఇద్దరు దేశం విడిచి పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. కల్తీ నెయ్యి సరఫరా ఆరోపణలో బోలేబాబా డెయిరీతోపాటు వైష్ణవి, ఏఆర్ డెయిరీ డైరెక్టర్లు, సీఈవోలను సిట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని కస్టడీకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసు అధికారులు.. ఈ వ్యవహారంతో లింకులున్న ఇతరులకు సంబంధించిన ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారంటున్నారు. ప్రస్తుతానికి

మిగతా 2

### తిరుపతి కేంద్రంగా
## అంతర్జాతీయ దేవాలయాల సదస్సు




**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ ఆధ్యాత్మిక సదస్సుకు తిరుపతిని వేదికగా ఎంచుకున్నారు. ఆ సదస్సు కూడా చాలా కీలకమైనది అంతర్జాతీయ దేవాలయాల సదస్సు పేరుతో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ సంయుక్తంగా సోమవారం ప్రారంభిస్తున్నారు అంటేనే ఈ సదస్సు ప్రాముఖ్యత ఏంటి అన్నది అర్థమవుతోంది. ఈ సదస్సుకు ఏకంగా 58 దేశాల నుంచి 11 మంది ప్రముఖ వక్తలు హాజరవుతున్నారు. దేవాలయాల నిర్వహణ, వాటి పద్ధతులు ఉత్తమమైన

మిగతా 2

## తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా ?




**తుని, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తునిలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం తునిలో 144 సెక్షన్ అమలు చేస్తుండగా.. శాంతిభద్రతల సమస్య కారణంగా ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికలు వాయిదా పడగా.. ఇప్పుడు మళ్లీ మూడోసారి కూడా వాయిదా పడడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయం సమీపంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వైసీపీ నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ముందే నేతలు ఒకరిపై మరొకరు వాగ్వాదానికి దిగారు. దీంతో మున్సిపల్ చైర్మన్ ఇంటిని టీడీపీ

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## భావజాలంపై దాడి

మానవ జీవితాన్ని ప్రభావితం చేసిన పుస్తకాలు, తమ పుస్తకాల ద్వారా ప్రపంచానికి అద్వితీయమైన జ్ఞాన సంపదను అందించిన రచయితలు ఏ దేశానికైనా గొప్ప సంపద. మంచి పుస్తకాలు కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి, ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. 'తినే పదార్థాల ప్రభావం మనిషిమీద వున్నట్టే— చదివే పుస్తకాల ప్రభావమూ మనిషిమీద వుండి తీరుతుంది' అంటారు కొడవటిగంటి. పుస్తక పఠనం వల్ల బుద్ధికుశలత, ఏకాగ్రత పెరుగుతుంది. ఎవ్వరైనా వ్యక్తిగత, వృత్తిగత, సామాజిక జీవితంలో రాణించాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా వున్న ఎంతోమంది మేధావులు, పెద్దపెద్ద వ్యాపారవేత్తలు, శాస్త్రవేత్తలకు పుస్తకాలు చదవందే రోజు గడవదు. 'జీవితంలో విజయాలు సాధించేందుకు విజయగాథలు చదవాలి' అంటారు అమెరికా రచయిత జిమ్‌రోమ్. అభివృద్ధికి పుస్తకం తల్లిలాంటిది. కొంతమంది మత విద్వేషాలతో ఆ విజ్ఞానాన్ని సమాధి చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఏం తినాలో, ఏం కట్టుకోవాలో, ఏ సాహిత్యం చదవాలో నిర్ణయించే మతోన్మాదం సమాజానికి ప్రమాదం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం. కుల మతాలు ఏవైనా, ప్రాంతం, దేశం ఏదైనా విజ్ఞానాన్ని పంచేది పుస్తకమే. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు పుస్తకాలపై దాడి చేయడం శోచనీయం. భావస్వేచ్ఛ, భావ సంఘర్షణలో భిన్న దృక్పథాలు, భిన్న వైఖరులు ఎప్పుడూ వుంటాయి. పురాణేతిహాసాల మీద కూడా అనేక భిన్నాభిప్రాయాలు వున్నాయి. రామాయణ కల్పవృక్షం మీద విమర్శ చేస్తూ..'రామాయణ విషవృక్షం' రాశారు రంగనాయకమ్మ. 1925లో చలం రాసిన 'మైదానం' నవల అతి పెద్ద సంచలనం. చలం భావాలను వ్యతిరేకిస్తూ—1933లో విశ్వనాథ సత్యనారాయణ 'చెలియలికట్ట', 1960లో గోపీచంద్ 'గడియపడని తలుపులు, మెరుపుల మరకలు' వంటి పుస్తకాలు రాశారు. కట్టమంచి రామలింగారెడ్డి మన ప్రబంధాలను, ప్రబంధ కవులను 'కవిత్వ తత్వ విచారము' అనే విమర్శనా గ్రంథంలో ఉతికి ఆరేశారు. అయితే, ఈ గ్రంథాన్ని ఖండిస్తూ కూడా మరో పుస్తకం వచ్చింది. వందేళ్ల క్రితం నాటి 'మాలపల్లి' నవలను అప్పటి మదరాసు ప్రభుత్వం రెండుసార్లు నిషేధించినా— దాన్నెవరూ నిలువరించలేకపోయారు. రాచరిక వ్యతిరేక కవిత్వం రాసిన వేమన, వీరబ్రహ్మం, అన్నమయ్య వంటివారిని కూడా జైళ్లలో వేయలేదు. ఈ ఆధునిక కాలంలోనే ఆ దుస్థితి దాపురించింది. ఇప్పుడు నిషేధాలు ఆ రూపంలో లేకపోయినా—ఆర్ఎస్ఎస్, బిజెపి వ్యతిరేక భావజాలంపైనా, సాహిత్యంపైనా, కవులు, రచయితలు, జర్నలిస్టులపైనా దాడులు, నిర్బంధాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇది స్వేచ్ఛ, సృజనాత్మకతకు, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. గతంలో 'అర్థనారి' పుస్తక రచయిత పెరుమాళ్ మురుగన్‌పై దాడి తెలిసిందే. హైదరాబాద్ బుక్ ఫెస్టివల్‌లో వీక్షణం ఎడిటర్‌పై కొందరు దాడికి తెగబడ్డారు. తిరుపతి బుక్ ఎగ్జిబిషన్‌లో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రాసిన 'ద్రౌపది' పుస్తకం అమ్మొద్దని, త్రిపురనేని రామస్వామి సాహిత్యాన్ని తూలనాడుతూ దాడికి దిగారు. ఇటీవల నెల్లూరులో జరిగిన పుస్తక ప్రదర్శనలో ఎంవీఎస్ శర్మ రాసిన 'సనాతన ధర్మం అంటే ఏమిటి?' పుస్తకావిష్కరణను అడ్డుకునేందుకు యత్నించారు. పుస్తకాలను చించినంత మాత్రాన వాటిలోని భావాలను చంపలేరు. భావప్రకటనా స్వేచ్ఛను అరికట్టలేరు. ఇది రాజ్యానికి, వ్యక్తికి మధ్య జరిగే పోరాటం. 'ఏ మతోన్మాదమైనా మొదట తన వాళ్ల కళ్లను పీకి అంధులను చేస్తుంది. తర్వాత మెదడు పీకి అవివేకులను చేస్తుంది. ఆ తర్వాత గుండెను పీకి క్రూరులుగా మార్చుతుంది. తర్వాత నరబలిని కోరుతుంది. ఇప్పుడిది మితిమీరిపోయింది. అతి త్వరగా మన పిల్లల కళ్లు, గుండె, మెదడులను ఈ మతోన్మాదపు నోటికి చిక్కకుండా కాపాడాల్సి వుంది' అంటారు దేవనూరు మహాదేవ. సాహిత్యం జీవితాన్ని, విమర్శ సాహిత్యాన్ని ఉన్నతీకరిస్తుంది. అలాంటి ఉన్నతమైన సాహిత్యానికి మకిలి అంటించడం, మతోన్మాద రంగుటద్దాల నుంచి చూడటం పరిపాటిగా మారింది. సాహిత్యం, సంస్కృతి, లౌకిక భావజాలంపై జరిగే దాడులు దేశభవితకు నష్టం కలిగిస్తుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## మారిషస్ మాజీ ప్రధాని అరెస్టు !

కాక తప్పలేదు. బ్రిటన్ నుంచి 1968లో స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఈ దేశం పెద్ద ఎత్తున డెవలప్ కావటం తెలిసిందే. ప్రవింద్ హయాంలో బ్రిటన్ ఛాగోస్ ఐల్యాండ్ ను ఈ దేశానికి అప్పగించటం తెలిసిందే. ఛాగోస్ కు సంబంధించి మరింత పరిహారాన్ని కోరుతూ ఆ దేశం బ్రిటన్ తో చర్చలు షురూ చేసింది. అయితే.. ఈ అంశంపై తుది నిర్ణయం అమెరికాదేనని తేల్చి చెప్పింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ముఖ్యమైన మిలిటరీ స్థావరంగా ఉన్న ఈ ద్వీప సముదాయాన్ని అమెరికాకు బ్రిటన్ అద్దెకు ఇవ్వటం తెలిసిందే. ఇక.. పలు ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆరోపణలతో పలువురు అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించి భారీ ఎత్తున నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల్లో ఓటమి ఎదురై.. ప్రధాని పదవి నుంచి వైదొలిగి.. మాజీగా మారిన వేళలో ఆయనకు అరెస్టు తప్పలేదు. అరెస్టు వేళ మాజీ ప్రధానమంత్రితో పాటు.. ఆయన సతీమణి కోబితను గంటల తరబడి విచారణ జరిపారు. విచారణను ఎదుర్కొంటున్న వారిలో ఆయన కోడలు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఆయన్ను సెంట్రల్ మారిషస్ లోని మోకాలో ఉన్న నిర్బంధ కేంద్రంలో ఆయన్ను ఉంచారు. మారిషస్ మాజీ ప్రధానిపై మనీ లాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. వాటికి సంబంధించిన ఆధారాలతో శనివారం సాయంత్రం ఆయన ఇంట్లో ఆర్థిక నేరాల కమిషన్ సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక డాక్యుమెంట్లతో పాటు ఖరీదైన వాచ్ లు.. పెద్ద ఎత్తున నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా చెబుతున్నారు. 2017 నుంచి గత ఏడాది (2024) వరకు మారిషస్ కు ప్రధానమంత్రిగా వ్యవహరించిన ప్రవింద్ జగన్నాథ్.. గత ఏడాది చివర్లో నిర్వహించిన ఎన్నికల్లో ఓటమిపాలు కావటంతో తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో నవీన్ రామ్ గూలం ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతామని.. ఆడిట్ నిర్వహిస్తామని ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వేళలో ప్రకటించిన కొత్త ప్రధాని తాను చెప్పినట్లే.. లెక్కలు తేల్చటంతో అరెస్టు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మాజీ ప్రధానితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన సతీమణి కోబితను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ.. ఆ తర్వాత ఆమెను విడిచి పెట్టారు. మాజీ ప్రధానిపై వచ్చిన ఆరోపణలు ఆయన లాయర్ ఖండించారు.

## కూటముల్లో 'మహా' గందరగోళం

వేరుపడిన ఆ ముక్కల్లో ప్రధాన పార్టీలయ్యాయి. ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించాయి. ప్రభుత్వంలోనూ భాగమయ్యాయి. అయితే, మహారాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు గందరగోళంగా మారాయి. కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ. అయితే, మహారాష్ట్రలో ఉన్నది మాత్రం బీజేపీ సారథ్యంలోని మహాయుతి. గత ఏడాది ఎన్నికల్లో మహాయుతి నెగ్గగా.. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్) పార్టీల మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఘోరంగా ఓడింది. తాజాగా ఈ రెండు కూటముల్లోని పార్టీల నేతల వ్యవహార శైలి చర్చనీయాంశం అవుతోంది. కార్యకర్తల్లో అయోమయానికి దారితీస్తోంది. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన అధినేత ఏక్ నాథ్ శిండేను ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంసించగా.. సీఎం దేవేంద్ర ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) నేత ఆదిత్య భేటీ అవడమే దీనికి కారణం. నవంబరులో జరిగిన ఎన్నికల్లో మహాయుతి, మహా వికాస్ అఘాడీ హోరాహోరీగా తలపడ్డాయి. మహాయుతి ఘన విజయం తర్వాత సీఎం అభ్యర్థి విషయంలో అధికార కూటమిలో, ఓటమిపై ప్రతిపక్ష కూటమిలో విభేదాలు తలెత్తాయి. అవన్నీ సద్దుకున్నా మళ్లీ రాజకీయ ప్రత్యర్థులతో భేటీలు చర్చలకు తావిస్తున్నాయి. ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) నేతలు మూడుసార్లు సమావేశమయ్యారు. మాజీ సీఎం ఉద్ధవ్ కుమారుడు, పార్టీ కీలక నేత ఆదిత్య ఠాక్రే రెండుసార్లు భేటీ అయ్యారు. ఫడణవీస్ శివసేనను చీల్చారని గతంలో తీవ్రంగా ఆరోపించారు ఉద్ధవ్ వర్గం నేతలు. సీఎం ఫడణవీస్ మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతోనూ భేటీ అయ్యారు. మామూలుగా అయితే ఇదేమంత విషయం కాదు. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో కీలకంగా మారాయి. దీంతో రెండు కూటముల్లోని పార్టీలు ప్రత్యర్థి పార్టీలతో అంటకాగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మీరు దారికి రాకుంటే వేరే మార్గాలు ఉన్నాయని భాగస్వాములను హెచ్చరికలు పంపడానికే ఈ సమావేశాలు అని అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల తర్వాత ఢిల్లీ వెళ్లిన ఆదిత్య ఠాక్రే.. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ను కలిశారు. అక్కడే ఉన్న శరద్ పవార్ ను మాత్రం కలవలేదు. కాగా, చాలా మంది శివసేన (ఉద్ధవ్) నేతలు ఎన్నికల్లో ఒంటరిగా వెళ్దామని ఉద్ధవ్ ఠాక్రేకు చెబుతున్నారు.

## హస్తినను కుదిపేసిన భూకంపం!

భయాందోళన చెందారు. ఈ భూకంప కేంద్రం ఢిల్లీకి సమీపంలో చూపించింది. కాగా, రిక్టర్ స్కేల్ పై 4.0గా భూకంపం తీవ్రత నమోదైంది. భూ కంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ కాళ్ల కింద నేల కదిలిపోవడంతో జనం ఇళ్లలోంచి పరుగులు తీశారు. భూ కంపం వచ్చినప్పుడు అరుదైన శబ్దాలు వినిపించాయని స్థానికులు చెప్పారు. భూమిలోంచి భారీ శబ్దాలు రావడంతో ఏమవుతుందోనని భయాందోళన కనిపించింది. అయితే భూమిలోపల ఐదు కిలోమీటర్ల లోతులో భూమి కంపించడం వల్ల భారీ శబ్దాలు వచ్చాయని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా తక్కువ లోతులో సంభవించే భూకంపాలు ఎక్కువ లోతులో వచ్చేవాటికంటే చాలా తీవ్రమైన ప్రభావం చూపుతాయంటారు.

## లోకేశ్ లెక్కలు

అప్పులతో కలిపితే రూ.14 లక్షల కోట్లు పైనే అప్పులు ఉంటాయని ప్రభుత్వం ఎదురుదాడి చేసింది. ఇలా తొమ్మిది నెలలుగా ఏపీ అప్పులపై కూటమి, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం జరుగుతుండగా, తాజాగా టీడీపీ యువనేత, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ వెల్లడించిన లెక్కలు మరింత ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించిన వైసీపీ అన్నిరకాలుగా భ్రష్టుపట్టించిందని ఆరోపించిన మంత్రి లోకేశ్.. వైసీపీ అప్పులపై తనదైన స్టైల్ లో లెక్కలు బయటపెట్టారు. ఏపీని పాలించిన ముఖ్యమంత్రులు అందరూ కలిపి 58 ఏళ్లలో చేసిన అప్పులకు రూ.14,155 కోట్లు వడ్డీగా చెల్లించేవారమని చెప్పిన లోకేశ్.. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల వల్ల వడ్డీ మొత్తం రూ.24,944 కోట్లకు చేరిందని వెల్లడించారు. 2019 వరకు ఉన్న ముఖ్యమంత్రులు చేసిన అప్పుపై కట్టిన వడ్డీకంటే జగన్ చేసిన అప్పుపై చెల్లించే వడ్డీనే దాదాపు రూ.11 వేల కోట్లు ఉందని లోకేశ్ చెప్పడం వైరల్ అవుతోంది. వైసీపీ అప్పులు రాష్ట్రాన్ని ఎంతలా కుదేలు చేశాయో చూపడానికి లోకేశ్ ఈ సారి వెరైటీ రూట్లో వచ్చారంటున్నారు. ఐదేళ్ల పాలనలో కేవలం అప్పులు చేస్తూ కాలం వెల్లదీసిన వైసీపీ నేతలు.. రాష్ట్ర ప్రజలపై తీవ్ర భారాన్ని మోపారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. తెచ్చిన అప్పులలో మూలధన వ్యయం తక్కువగా ఉండటం వల్ల సంపదను సృష్టించలేకపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే విమర్శిస్తున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పణంగా పెట్టి అప్పులు చేయడమే కాకుండా, తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని వైసీపీ విమర్శించడాన్ని ముఖ్యమంత్రి తప్పుబడుతున్నారు. తాను సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోవడానికి వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసమే కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు కూటమి నేతలు ప్రచారం చేస్తున్నారు.

## కూటమి తీపి కబురు

రూపొందించబడిందని వివరించారు. విద్యార్థులు తమ చదువుకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్స్, చదువు సంబంధిత ఖర్చులకు ఉపయోగించుకునేందుకు ఈ డబ్బులు వినియోగించుకోవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఈ పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయాన్ని తెలిపారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక పథకాన్ని అమలు చేసింది. కానీ ఆ పథకం కింద ఒక విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయం అందించబడింది. ప్రస్తుతం తల్లికి వందనం పథకంతో విద్యార్థుల అందరికి రూ. 15000 ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకం వల్ల ఆర్థిక కారణాలతో విద్యార్థులు చదువు మానేసే పరిస్థితులు ఇక ఉండవని కూటమి నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇప్పటికే పలు పథకాలు అమలులో ఉన్నాయి. ఆ పథకాల్లో పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు ముఖ్యంగా ఉన్నాయి. ఈ పథకాలు ప్రజలకు మరింత సహాయం చేస్తుండగా తల్లికి వందనం పథకం కూడా ఇప్పుడు అమలు కానుందని కూటమి పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్..! :** ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల్లో ఉద్యోగుల విభజన సరిగా లేదనే విమర్శల నేపథ్యంలో తాజాగా కూటమి సర్కార్ వీటిపై ఫోకస్ పెట్టింది. సచివాలయాల్లో ఉద్యోగుల్ని హేతుబద్ధీకరించాలని కేబినెట్ లోనే నిర్ణయం తీసుకుంది. దీంతో తమ ఉద్యోగాలు ఉంటాయో ఊడతాయో తెలియని పరిస్థితి వారిలో నెలకొంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ మంత్రి ఇవాళ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ నేపథ్యంలో ఇవాళ ఉద్యోగ సంఘాలతో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి భేటీ అయ్యారు. ఇందులో ఉద్యోగుల హేతుబద్ధీకరణపై చర్చతో పాటు ప్రమోషన్లు, పీఆర్సీ వేయాలనే డిమాండ్లు వచ్చాయి. ఇందులో ఉద్యోగుల్ని మూడు కేటగిరీలుగా విభజిస్తున్నట్లు తెలిపారు. అలాగే సీనియర్ అధికారుల్ని ఓ కమిటీని నియమించి నిబంధనలు కూడా రూపొందించి అమలు చేస్తామన్నారు. అదే సమయంలో ఈ ప్రక్రియను అడ్డుపెట్టుకుని సచివాలయ ఉద్యోగుల్ని తొలగిస్తారనే ప్రచారాన్ని కొందరు తెరపైకి తెస్తున్నారని మంత్రి స్వామి ఆక్షేపించారు. ప్రభుత్వం మాత్రం సచివాలయ ఉద్యోగుల్ని తొలగించే ఉద్దేశం లేదని మంత్రి చెప్పేశారు. కొన్ని శాఖల్లో చాలా ఖాళీలున్నాయని తెలిపారు. మరోవైపు మహిళా పోలీసుల విషయంలోనూ మహిళా సంక్షేమ శాఖతో పాటు హోంశాఖతో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగ సంఘాలకు మంత్రి స్వామి తెలిపారు. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నేపథ్యంలో సచివాలయ ఉద్యోగుల్లోనూ భయాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అయితే వాలంటీర్ల వ్యవస్థతో పోలిస్తే సచివాలయ ఉద్యోగులు శాశ్వత ఉద్యోగులు కాబట్టి వారిని తొలగించడం కుదరదని ప్రభుత్వం చెబుతోంది.

## హిందూత్వ నినాదం

పర్యటించనున్నారు. ఈ సదరంగా ఈ తరహా సదస్సులను మరిన్నిటిలో ఆయన పాలు పంచుకుంటారు. అలాగే ఆరెస్సెస్ ఏర్పాటు చేసే మేధో మథన సదస్సులో ఆయన ప్రసంగాలు చేస్తారు. బెంగాల్ లో ఎన్నికలు నేపథ్యంలో హిందూత్వ నినాదాన్ని గట్టిగా ఆరెస్సెస్ వినిపించడం వెనక హిందువుల ఓట్లను పోలరైజ్ చేసే ఆలోచన ఉందని అంటున్నారు. నాలుగవ సారి వరసగా మమతా బెనర్జీ గెలవదని గెలవకూడదని ఆరెస్సెస్ బీజేపీ గట్టిగా కోరుకుంటున్నాయి. ఇక ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఏడాది ముందుగా వెళ్ళి అక్కడ పరిస్థితులను అధ్యయనం చేస్తుది. ఆ మీదట తనదైన కార్యాచరణ మొదలెడుతుంది. ఇపుడు ఆరెస్సెస్ ఆ విధంగా బెంగాల్ లోకి ప్రవేశించిందా అన్న చర్చ సాగుతోంది. మమతా బెనర్జీ ప్రభుత్వం ఆరెస్సెస్ సభలను అనుమతి ఇవ్వకపోయినా కోర్టు ద్వారా తెచ్చుకుని మరీ నిర్వహిస్తున్నారు అంటే ఆరెస్సెస్ బెంగాల్ మీద గట్టిగా గురి పెట్టింది అని అంటున్నారు.

## రాజా వారి అడ్డాలో రామకృష్ణ రాజకీయం..!

అధికారం చేపట్టే పరిస్థితి వచ్చింది. యనమల వ్యూహంతో ఇప్పటి వరకు తుని మునిసిపాలిటీలో 10 మందికిపైగా వైసీపీ కౌన్సిలర్లు.. సైకిల్ ఎక్కారు. మరో ఐదారుగురు ఈ రోజు లేదా రేపు.. పార్టీ మారే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీరికి విందు లు ఏర్పాటు చేస్తూ..యనమల చేస్తున్నరాజకీయాన్ని రాజా అడ్డుకోలేక పోతున్నారన్న వాదన వైసీపీలో నూ వినిపిస్తోంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి చెందిన వారే.. ఆయనకు దూరమవుతున్నారట. మరోవైపు.. టీడీపీలోకి వస్తే.. కాంట్రాక్టులు దక్కుతాయన్న ఆశ వైసీపీ కౌన్సిలర్లను మరింత రంజుగా ఆకట్టుకుంటోంది. ఈ పరిణామాలతో తుని రాజకీయాలు రోజు కో మలుపు తిరుగుతున్నాయి. ఇదిలావుంటే.. యనమల రామకృష్ణుడి సోదరుడు కృష్ణుడు వైసీపీలోనే ఉన్నారు. కానీ, ఆయన కూడా.. మౌనంగానే వ్యవహరిస్తున్నారు. త్వరలోనే పాతగూటికి చేరిపోయే అవకాశం ఉందని.. అందుకే ఆయన ఇంత జరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇక, తునిలో రాజకీయాలు గతానికి భిన్నంగా మారడం.. తిరిగి యనమల పుంజుకుంటుండడంతో వైసీపీ ఉంటుందా? ఊడుతుందా? అనే సందేహాలు కూడా తెరమీదికి వస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## కేటీఆర్ భావోద్వేగ పోస్ట్

పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఎర్రవల్లిలోని ఫాం హౌస్‌లో ఉంటున్న బీఆర్ఎస్ అధినేతను కలిసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. తన తండ్రి, రాజకీయ మార్గదర్శి కేసీఆర్ కు ఆయన జన్మదినంగా సందర్భంగా కుమారుడు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. 'నాన్న.. నువ్వే నా హీరో.. తెలంగాణకు కూడా' అంటూ కొనియాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ రెండో దఫా అధికారంలోకి వచ్చాక కేటీఆర్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సంగతి తెలిసిందే. కాగా, ప్రతి తండ్రి తమ బిడ్డకు హీరో అని వారు చెబుతారు, మా నాన్న నా ఒక్కడికే కాదు, తెలంగాణ హీరో అయినందుకు నేను ధన్యుడిని" అని కేటీఆర్ పేర్కొన్నారు. "తెలంగాణ అనే కలను ప్రేమించి, పోరాడి, వ్యక్తిగత జీవితం వదులుకుని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. మీరు సాధించిన దాంట్లో కనీసం కొంతైనా సాధించాలనేది తన ఏకైక కల అని.. మీరు మీ కొడుకు అని గర్వంగా పిలుచుకునే వ్యక్తిగా ఉండటమే తన ఏకైక లక్ష్యం అని కేటీఆర్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు.

## తమ్ముళ్ళకు బాబు బిగ్ టాస్క్!

చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతీ ఎన్నికా ఒక పరీక్ష అని బాబు చెప్పారు. అంతే కాదు తాను మార్కులు వేస్తాను అని అంటున్నారు. అంతా విభేదాలు మరచి ఒక్కటిగా కష్టపడాలని ఆయన సూచించారు. సమిష్టిగా పనిచేస్తేనే విజయం దక్కుతుందని ఆయన అన్నారు. నేతలకు ఎపుడూ రిలాక్స్ అన్నది ఉండరాదని ఆయన అన్నారు. గ్రౌండ్ లెవెల్ లో అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా బాబు 93 శాతం స్ట్రైకింగ్ రేటు సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి ఫలితాలే రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో ఈ ఫలితాలు తమ్ముళ్ళకు ఒక పరీక్ష అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు అని ఆయన కోరుతున్నారు. మరి తమ్ముళ్ళు సార్వత్రిక ఎన్నికల నాటి ఫలితాలను ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధిస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఇక ఎమ్మెల్యేలు ఎంపీలు కో ఆర్డినేషన్ తో పనిచేయాలని ఆయన కోరుతున్నారు. చాలా చోట్ల అయితే తెలియని వర్గ పోరు ఉంది. అలాగే మంత్రులు ఎమ్మెల్యేల మధ్య కొంత గ్యాప్ ఉంది. మరో వైపు చూస్తే క్షేత్ర స్థాయిలో కూటమి పార్టీల మధ్య 2024 ఎన్నికల నాటి సఖ్యత కూడా ఎంతవరకూ ఉందో తెలియదు. ఏది ఏమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నుంచి గట్టి పోటీ లేకపోవడం శ్రీరామ రక్ష గానే ఉంది. అదే సమయంలో వామపక్షాల నుంచి పోటీ కొంత కలవరపెడుతోంది. వామపక్షాలకు సాలిడ్ ఓటు బ్యాంక్ ఉంటుంది.

## కేశినేని నాని నచ్చిన రూటు ?

ఎంపీలలో తాను ఎంతో గ్రేట్ అనుకున్నారని చెబుతారు. వైసీపీ వేవ్ ని తట్టుకుని మరీ గెలిచిన తనకు పార్టీ కంటే ఎక్కువ జనాదరణ ఉందని భ్రమించారు అని అంటారు. మొత్తానికి ఆయన గత అయిదేళ్ళ ఎంపీ పదవిలో టీడీపీ అధినాయకత్వంలో గ్యాప్ పెంచుకున్నారని అంటారు. ఆయన స్వయంకృతాపరాధం అని అంటారు. ఆయన టీడీపీలో ఉండి ఉంటే ఈపాటికి మూడవసారి వరుసగా విజయవాడ నుంచి గెలిచి హ్యాట్రిక్ ఎంపీగా ఉండడమే కాదు కేంద్ర మంత్రిగా కూడా కీలక స్థానంలో ఉండేవారు అని అంటారు. ఆయన పార్టీకి దూరమై వైసీపీలో చేరి 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు. దాంతో ఆయన ఓటమి పాలు అయిన తరువాత తనకొద్దీ రాజకీయం అని గుడ్ బై కొట్టేశారు. ఇది జరిగి ఎనిమిది నెలలు పై దాటుతోంది. కేశినేని నాని ఊసు అయితే ఎక్కడా లేదు. ఆయన ఇక ఇంతే కాబోలు అని అంతా అనుకున్నారు. కానీ సడెన్ గా ఆయన తెరపై ప్రత్యక్షం అయ్యారు. నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల నుంచి తప్పుకున్నాను కానీ ప్రజా సేవ నుంచి కాదని కొత్త ట్విస్ట్ ఇచ్చారు. అంటే తాను ఇక మీదట ప్రజలలో ఉండి ప్రజా సేవ చేస్తాను అని చెబుతున్నారన్న మాట. అంతే కాదు తనకు విజయవాడ అంటే పిచ్చి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను రెండు సార్లు ఎంపీగా విజయవాడ చేసింది అని అన్నారు. నగరాభివృద్ధికి తన వంతుగా పాటుపడతాను అని ఆయన అంటున్నారు. ఇక ఎవరి వల్ల కాదు, ఎప్పటికీ అసాధ్యం అనుకున్న దుర్గ గుడి ఫ్లై ఓవర్ ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కలిసి మాట్లాడి నిజం చేశాను అని ఆయన చెప్పారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో తాను చేసినా వాటిని వాటిని విస్మరించారని కేశినేని నాని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిజాయితీ పరుడిని అని తన రాజకీయ జీవితంలో ఎవరి దగ్గరా కప్పు కాఫీ తాగలేదని అంత నిబద్ధతతో పనిచేశాను అని నాని చెప్పుకున్నారు. మొత్తం మీద నాని మళ్ళీ జనంలోకి వచ్చారు. మరి ఆయనకు విజయవాడ అంటే పిచ్చి, ప్రజా సేవ చేస్తాను అని అంటున్నారు. ప్రజా సేవకు పర్యాయపదం రాజకీయాలే. పైగా ఆయన రాజకీయ నేతగా చాలా ఏళ్ళు ఉన్నారు. దాంతో ఆయన తొందరలో రాజకీయాల్లోకి తిరిగి ప్రవేశిస్తారా అన్న చర్చ సాగుతోంది. ఇక ఆయన తాను కాదు అనుకున్నా తన కుమార్తె కేశినేని శ్వేతను అయినా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండేలా చూస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమెకు ఎంతో భవిష్యత్తు ఉంది. ఆమె 2021లో టీడీపీలో మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేయబడ్డారు. బ్యాడ్ లక్ ఆ ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు.

## భూమన, వైవీ సేఫ్ !

పాత్రధారులు అరెస్టు అయినా, సూత్రధారులను అరెస్టు చేయాల్సివుందని అంటున్నారు. కస్టడీలో ఉన్న నిందితులు ఇచ్చిన సమాచారం ప్రకారం గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరి పాత్రపై స్పష్టమైన ఆధారాలు లభించినట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో పాలకమండలి సభ్యుడిగా నియమితుడైన ఓ సభ్యుడితోపాటు అప్పట్లో తిరుమల వ్యవహారాల్లో చక్రం తిప్పిన ఓ ఉన్నతాధికారిపై సిట్ అధికారులకు అనుమానాలు ఉన్నాయంటున్నారు. వీరిద్దరిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇస్తారని, అప్పుడే అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది. కల్తీ నెయ్యి సరఫరా ఒప్పందాల్లో ఈ ఇద్దరికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని ప్రధాన పత్రికల్లోనూ వార్తలు వస్తున్నాయి. గత పాలకమండలిలో అత్యంత కీలకంగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడితో టీటీడీ అధికారికి మంచి సంబంధాలు ఉండేవని, వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు బంధుత్వంగా మారే వరకు వెళ్లిందని అంటున్నారు. దీంతో వీరిద్దరి బ్యాంకు అకౌంట్స్ డిటైల్స్ ను సిట్ పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా డెయిరీ నిర్వాహకులు, టీటీడీ అధికారులు, వీరి మధ్యపరిచయానికి ఉపయోగపడిన వ్యక్తుల ఫోన్ కాల్ డేటాను తెప్పించుకున్నారని అంటున్నారు. మొత్తంగా కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆ ఇద్దరి అరెస్టుతో ఈ ఎపిసోడ్ కు ఫుల్ స్టాప్ పడుతోందని అంటున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడారంటూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే బయటపెట్టింది. గత జూలైలో ఈ విషయం వెలుగుచూడగా, లడ్డూ నాణ్యతపైన తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ కేసులో వైసీపీ ముఖ్యనేతలను టార్గెట్ చేస్తూ ప్రభుత్వం పావులు కదిపిందనే అభిప్రాయం వ్యాపించింది. అయితే దీనిపై కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా, కోర్టు సీబీఐ, ఏపీ పోలీసులతో కలిపి ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించింది. దీంతో గతంలో టీటీడీ పాలకమండలి అధ్యక్షులుగా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిని టార్గెట్ చేసినట్లు వైసీపీ ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంలో తన నిజాయితీని నిరూపించుకునేందుకు శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేస్తానని భూమన ప్రకటించడం, అప్పట్లో ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వకపోవడం రాజకీయంగా దుమారం రేపింది. ఇలాంటి పరిస్థితుల్లో పాలకమండలి అధ్యక్షులకు ఈ వ్యవహారానికి సంబంధం లేనట్లు సిట్ దర్యాప్తులో నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. కేవలం ఓ అధికారి, పాలకమండలి సభ్యుడు కలిసి ఈ తతంగం నడిపినట్లు సిట్ తేల్చినట్లు తాజా వార్తలు బయటపెడుతున్నాయి. దీంతో వైవీ, భూమన ప్రస్తుతానికి సేఫ్ అంటూ చెబుతున్నారు.

## అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

విధానాలు దేవాలయాల ప్రాంగణాలలో ఉండాల్సిన ఆధ్యాత్మిక పర్యావరణ వ్యవస్థలు ఇవన్నీ ఈ సదస్సులో చోటు చేసుకోబోతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులో సాంకేతికత అందిపుచ్చుకుని డిజిటలైజేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ఎలా పెంపొందించవచ్చు అన్నది కూడా చర్చించనున్నారు. అంతే కాదు ఈ అంతర్జాతీయ సదస్సు వికసిత్ భారత్ అన్న ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యానికి అనుసంధానం చేయడమే అతి ముఖ్య ఉద్దేశ్యంగా చెబుతున్నారు. ఈ సదస్సు అంత్యోదయ ప్రతిష్టాన్ సంస్థ నిర్వహిస్తోంది. ఈ సదస్సు ద్వారా ఇసనాతన ధర్మం, ధార్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోంది. మొత్తం మీద చూస్తూంటే తిరుపతి వేదికగా ఇంత పెద్ద సదస్సు నిర్వహించాలనుకోవడం విశేషం. ఆ మధ్యన సనాతన ధర్మ బోర్డు దేశంలో ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతి వేదికగానే వారాహి సభను నిర్వహించి డిక్లరేషన్ చేశారు. ఇపుడు ఏకంగా ప్రపంచ దేవాలయాల సదస్సు జరుగుతోంది. దీనికి బీజేపీ ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ హాజరవుతున్నారు అంటే ఏపీలో ఈ తరహా సదస్సు నిర్వహించడం ద్వారా మరింతగా సనాతన ధర్మం మీద చర్చ జరగాలని కోరుకుంటున్నట్లుగానే ఉంది అంటున్నారు. ఈ సదస్సు వెనక బీజేపీ సహా ధార్మిక సంస్థలు ఉన్నాయని తెలుస్తోంది. బీజేపీకి చెందిన మహారాష్ట్ర శాసనమండలి సభ్యుడు ప్రసాద్ లాడ్ ఈ సదస్సు గురించి మీడియాకు తెలియచేశారు. నరేంద్ర మోడీకి బాసటగా ఉండడానికే ఈ తరహా సదస్సులు అని చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే ఈ అంతర్జాతీయ దేవాలయాల సదస్సు అన్నది మాత్రం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంగా ఏపీలో ఉండనుంది. ఈ సదస్సు ద్వారా ఏ రకమైన డిక్లరేషన్లు రూపొందిస్తారు అన్నది చూడాల్సి ఉంది. ప్రపంచ దేవుడు వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో నిర్వహిస్తున్న ఈ సదస్సు మీద సర్వత్రా ఆసక్తి అయితే ఉంది.

## తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా ?

నేతలు ముట్టడించారు. ఈ క్రమంలోనే మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఇక మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒక్కొక్కటిగా కైవసం చేసుకుంటోంది. పెద్ద సంఖ్యలో వైసీపీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు టీడీపీలో చేరుతుండటంతో వైసీపీ క్రమంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కోల్పోతోంది. తాజాగా పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ గా ఉన్నం భారతి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియకు 17 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. 30వ వార్డు కౌన్సిలర్ గా ఉన్న ఉన్నం భారతికి మిగిలిన కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రీసెంట్ గానే పులివెందుల మున్సిపాలిటీలో కూడా ఒక కౌన్సిలర్ టీడీపీలో చేరడం హాట్ టాపిక్ అయ్యింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






పట్టభద్రుల ఎన్నికలు నిర్వహణలో

## ప్రీసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకం

### ఆర్‌డిఓకె మాధవి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఫిబ్రవరి 17: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల శాసన మండలి పట్టబద్రుల ఎన్నికలు నిర్వహణలో ప్రీసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని స్థానిక రెవెన్యూ డివి జనల్ అధికారిణి కె మాధవి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు అమలాపురం డివిజన్ పరిధిలో 45 పోలింగ్ కేంద్రాలకు ఈనెల 27న నిర్వహించనున్న పోలింగ్కు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ ఇతర ప్రీసైడింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల పోలింగ్ ప్రక్రియ శాంతియుత వాతావరణంలో సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించ డానికి ఈ శిక్షణలో అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించుకో వాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియకు నియ మింపబడ్డ అధికారులు చట్ట బద్ధంగా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాసనమండలి పట్టభద్రుల పోలింగ్ కేంద్రం నందు సుమారుగా 1000 మంది లోపు ఓటర్లు ఉంటారని ఆమె స్పష్టం చేశారు పోలిం గ్కు ముందు రోజు డిస్ట్రిబ్యూ షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం 45 రకాల మెటీరి యల్ను సేకరించుకొని పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో నియమిం పబడ్డ సిబ్బంది అందరితో సహా చేరుకో వాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం ముందు భాగంలో పోటీలో ఉన్న అభ్యర్థులు పేర్లు జాబితాను ప్రదర్శిం చాలని, సిట్టింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ ను సిద్ధం చేసుకోవాలని ఆమె తెలి పారు. సిబ్బందికి విధులు కేటాయించాల న్నారు మొదటి పోలింగ్ అధికారి ఓటర్ల జాబితా మార్కుడు కాపీకి ఇన్చార్జిగా వ్యవ హరించాలని, గుర్తింపు కార్డు ఆధారంగా ఓటర్ ను ధ్రువీకరించాలని ఓటర్ యొక్క సీరియల్ నెంబరు పేజి నెంబర్ను బిగ్గరగా అందరికీ వినిపించేలా చదవాలని, ఇండెలిబుల్ ఇంక్ తో ఎడమచేతి వేలుపై చర్మం నుండి గోటి వరకు మార్కింగ్ చేయాలని, ఓటర్ జాబితాలో టిక్ మార్కింగ్ చేయాలన్నారు.

రెండో పోలింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ కు ఇన్చార్జిగా వ్యవహ రిస్తూ సీరియల్ నెంబరు ప్రకారం, రిజిస్టర్ పై ఓటర్ సంతకం చేయించాలని బ్యాలెట్ పేపర్ పోల్డింగ్ చేస్తూ మరల ఓటింగ్ అయిన తర్వాత అదే రీతిలో మడత పెట్టి బాక్సో వేయాలని సూచించాలన్నారు మూడో పోలింగ్ అధికారి స్కెచ్ పెన్ సరఫరా చేసి, ఇన్ డెలిబులింక్ మార్కింగ్ పరిశీలించి బ్యాలెట్ పేపర్ ను సరఫరా చేస్తారన్నారు. అదేవి ధంగా ఛాలెంజ్ ఓటు టెండర్ ఓటు ప్రక్రియలను అవస రమైన సందర్భంలో చేపట్టాలన్నారు. శిక్షణ ఫ్యాకల్టీ మరియు మం డపేట తాసిల్దార్ తేజేశ్వ రరావు పోలింగ్ ప్రక్రియ నిర్వహణ చట్టబద్ధమైన కవర్లు చట్టబద్ధం కాని కవర్లు నింపడం వాటి ప్యాకింగ్, తదితర అంశాల పట్ల సంపూర్ణ మైన అవగాహనను పీవోలు ఏపీవోలు ఇతర పిఓలకు కల్పించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి ఎల్ ఎన్ రాజకుమారి స్థానిక తహసిల్దార్ అశోక్ కుమార్, కోఆర్డినేషన్ సెక్షన్ సూప రింటెండెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన గైట్ కాలేజీ

# వైస్ ప్రిన్సిపల్ బత్తుల కిరణ్



*గత ఐదేళ్లు చీకటి పాలన...*

*ప్రస్తుతం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన*

*అందరి సంక్షేమం కోరుకునేదే కూటమి ప్రభుత్వం*

*కష్టించిన ప్రతి కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది*

*ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుస్తుంది*

*ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ఐదేళ్ల పాలన చీకటి రోజులు కాగా ఆ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమం అందిస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హితవుపలికారు. గైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బత్తుల కిరణ్ 100 మంది విద్యావేత్తలతో దానవాయిపేట పార్కు పక్కన అద్దేపల్లి బీఈడి కళాశాల వీధిలో ఆదివారం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన గన్ని కృష్ణ తదితరులు కండవాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో అందరూ విద్యావేత్తలు చేరడం శుభపరిణామని, రెట్టించిన ఉత్సాహంతో పని చేద్దామని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఒకసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయలేదని,తమ కూటమి ప్రభుత్వం త్వరలో డీఎస్సీ ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తుందని చెప్పారు. ప్రతి విద్యావంతుడికి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేసిందని తెలిపారు.సమస్యలు లేని నగరంగా రాజమండ్రిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, ఆర్యాపురం బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా తదితరులు మాట్లాడుతూ ఎన్నికల్లో సుమారు 74 వేల మెజారిటీతో గెలిచినా ధూం ధాంగా విజయోత్సవాలు చేసుకోకుండా నిత్యం ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నిజమైన ప్రజానాయకుడని వక్తలు కొనియాడారు. జగన్ రాక్షస పాలన సమయంలోనే టీడీపీ మూడు ఎమ్మెల్సీస్థానాల్లో గెలిచిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నందున రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ఐక్యంగా పని చేస్తున్నందున టీడీపీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. 2029 ఎన్నికల్లో కూడా వాసు పోటీ చేస్తారని తెలిపారు. ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ కోళ్ళ బాబు, మాజీ కార్పొరేటర్ కురుమిల్లి విజయశేఖర్, అంగన్ వాడీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి టీడీపీ తదితరులు మాట్లాడారు. అనంతరం పార్టీలో నూతనంగా చేరిన బత్తుల కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 50 కంపెనీలు తీసుకు వచ్చి 10 వేలమందికి ఉద్యోగాలు కల్పించారని కొనియాడారు. భారీ మెజారి టీతో గెలిచామన్న విజయగర్వం లేకుండా నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ వారి సంక్షేమానికి, నగరాభివృద్ధి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం తపిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలుతీసుకుంటున్నారని, ఇవన్ని తమను టీడీపీ వైపు ఆకర్షించేలా చేశాయని బత్తుల కిరణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మత్స్యకారులలకు సిఎస్ఆర్ నిధులు

## వెంటనే ఇవ్వాలి

*గ్రామీణ శాసనసభ్యులు నానాజీ*

*ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న మత్స్యకారులకు నష్టపరిహారం*

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** సిఎస్ఆర్ నిధులు సక్రమంగా విడుదల చెయ్యాలి అని కోరుతూ మాజీ మంత్రి వర్యులు మల్లాడి కృష్ణ రావు కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు,ముమ్మిడివరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజుతో కలిసి కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ శ్రీ షన్ మోహన్ షగిలి వారికీ వినతి పత్రం అందించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతలకు చెందిన మత్స్యకారులకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తున్నారు. కాకినాడ మరియు కాకినాడ రూరల్, పిఠాపురం,తుని కొనసీమ ప్రాంతాల్లో మత్స్య కారులకు నష్ట పరిహారంఇవ్వడం లేదు. పరిశ్రమలు రావడానికి వ్యతిరేకం కాదు రావాలి కానీ సముద్ర తీర ప్రాంతాల్లో పరిశ్రమలు రావడం తో మత్స్య కారులు తీవ్రముగా నష్టపోతున్నారు.చేపల వేట కోసం వందల కిలో మీటర్లు దూరం వేటకు వెళుతున్నామత్స్యకారులకు సి ఎస్ ఆర్ నిధులు తక్షణమే ఇవ్వాలి అని కోరారు.

# కేంద్ర రైల్వేమంత్రిని అరెస్టు చేయాలి

### జెటి రామారావు.. రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో ఉద్రిక్తత



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశంలో రోడ్డు ప్రమాదాలకు మించి రైల్వే ప్రమాదాల అత్యధికంగా జరుగుతున్నా అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవను వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు జేటి రామారావు డిమాండ్ చేశారు ఉదయం స్థానిక రాజమండ్రి రైల్వే స్టేషన్ ఎదురుగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు రైల్వే ప్రమాదాలపై భారతదేశం పరువు విదేశాలలో నవ్వుల పాలవుతోందని, నిన్న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో అనేకమంది అమాయకులు చనిపోతు న్నప్పటికీ కూడా రైల్వే మంత్రి స్పందించకపోవడం కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా ఉండడం కారణంగానే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. అలాగే రైల్వేలో కొత్తగా రిక్రూట్మెంట్ లేకపోవడం రైల్వేలను పూర్తిస్థాయిలో ఆధునీకరించకపోవడం, నాసిరకం పనిముట్లు కమ్యూనికేషన్ పరికరాలు, అవినీతి కారణంగానే అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అయితే ప్రమాదం జరిగిన ప్రతిసారి కమిటీలతో కాలయాపన చేస్తున్నారే గాని కమిటీ సిఫార్సులు అమలు చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్నిసార్లు రైల్వే బోగీలు ఎగిరెగిరి పొలాల్లో పడడం స్థానికులు కూడా ప్రమాదాలకు గురవడం లాంటి సంఘటనలు కూడా జరుగుతూ ఉన్నాయని వాపోయారు, ఢిల్లీ తొక్కిసిలాట లో చనిపోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని జెటి రామారావు డిమాండ్ చేశారు. ఈలోపుగా రైల్వే స్టేషను లోనికి, పట్టాలమీదకు,ప్లాట్‌ఫారమ్ మీదకు వెళ్లడానికి యత్నించిన అందోళనకారులను,జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ అధికారులు అడ్డుకున్నారు,కొంత ఉద్రిక్తత అనంతరం జెటితో సహా 2వ పట్టణ పోలీసు స్టేషనుకు తరలించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బందారు కోదండం, వై వీరభద్రరావు,యన్ సత్యనారాయణ,కె సుబ్బారావు, పి అప్పలరాజు,బి ధనబాబు,వై రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలు బేకాతర్... నీటిపారుదల శాఖ నిర్లక్ష్యం

**అల్లవరం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ సాగు భూములకి నీరు అందించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచనలు చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని అల్లవరం రైతులు ఆవేదన చెందుతున్నారు. అల్లవరం మండలం కొమరగిరి పట్టణం గ్రామం నాలుగో నెంబర్ పంట కాలువ ఆయకట్టు భూములకు సాగునీరు అందటం లేదని సోమవారం తహసిల్దార్ కి రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది. నీటిపారుదల శాఖ అధికారులు సాగునీరు అందించడంలో విఫలమవుతు న్నారని రైతులు ఆందోళన చెందారు. దీనిపై తాహసిల్దార్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో సాగునీరు అందించేలాగా నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాగునీరు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ ఆందోళనలో కె రామకృష్ణతో పలు రైతులు పాల్గొనడం జరిగింది.





## అంగన్వాడీల ధర్నా

### ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారడం లేదు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిశీలించాలని కోరుతూ కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామం సమగ్ర శిశువు అభివృద్ధి సేవా కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజు పిలుపుమేరకు కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్షరాలు ఏ వీర వేణి, కార్యదర్శి బి వీరమణి, కోశాధికారి వరలక్ష్మి, అంగన్వాడి రాజేశ్వరి లు మరియు కాకినాడ రూరల్ సిఐటియు కార్యదర్శి రాజా ల ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మా రాతలు మారటం లేదని అంగన్వాడి వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కరణ ఖర్చు 20000 వారి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలని సమ్మె కాలంలో చనిపోతే వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్లు ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని పిల్లలకు తల్లి వందనం పథకాన్ని అమలు చేయాలని ఐదు సంవత్సరాలలో పిల్లలను అందరూ అంగన్వాడి సెంటర్లో ఉండేటట్లుజీవోలు ఇవ్వాలని తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకును రెగ్యులర్గా సరఫరా చేయాలని మెనూ ఛార్జీలు పెంచాలని తెలిపారు వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ కనీసం మూడు నెలలు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో తనుజ వరలక్ష్మి,అన్నపూర్ణ లక్ష్మి , వ్యాపారమ్మ, ఎం భవాని, అచ్యుతరత్నం, నాగజ్యోతి కాకినాడ రూరల్ కరప మండలాలకు సంబంధించిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు

### డిఎస్పీ రఘువీర్



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** ప్రజలతో పోలీసులు స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండేల స్నేహపూరిత పోలీసింగ్ అమలు చేస్తున్నామని రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ పేర్కొన్నారు.మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో దాతల సహకారంతో ఆధునీకరించిన సీఐ గది ను రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ సోమవారం ప్రారంభించారు. రిసెప్షనిస్ట్, మహిళా హెల్ప్ డెస్క్ లను ఆయన ప్రారంభించారు. టౌన్ సిఐ సురేష్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇక్కడి పోలీస్ స్టేషన్ ను మరింత విశాలమైన ప్రదేశం లో నూతనంగా నిర్మించాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతా అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ సురేష్, రూరల్ సీఐ పీతల దొర రాజు, టౌన్ ఎస్.ఐ హరికోటి శాస్త్రి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు వ్యక్తులు గంజాయితో అరెస్టు- డీఎస్పీ శ్రీకాంత్

### కేజీ 700గ్రాముల గంజాయి, బైక్,3 సెల్ ఫోన్లు స్వాధీనం



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్ :** గంజాయితో సులువుగా డబ్బు సంపాదించాలని యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని రాజమహేంద్ర వరం ఉత్తరమండల డిఎస్పి వై శ్రీకాంత్ తెలిపారు. సోమవారం కోరుకొండ మండలం జంబుపట్నం రోమ్ సిటీ వద్ద గంజాయితో సంచరిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి కేజీ 700గ్రాముల గంజాయి,హీరో హెూండా బైక్, మూడు చరవాణిలు స్వాధీనం చేసుకున్నమన్నారు. కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, ముద్దాయిలను రిమాండ్ కి పంపిస్తూన్నామన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయసమావేశంలో మాట్లాడుతూ కోరుకొండ గ్రామానికి చెందిన గంటివాడ లోవరాజు, గోకరకొండ నరేష్, శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన గోలుకొండ చంద్ర దుర్గ, శ్రీరాంపురం గ్రామానికి చెందిన కామిశెట్టి చరణ్ కుమార్, నడిపల్లి అంజి సాయిలను అరెస్టు చేసామన్నారు.

మరో నిందితుడు కాళ్ల నరేష్ పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయ న్నారు. గంజాయికి సంబంధించి రవాణా, అమ్మకాలు, గంజాయి తాగుతున్న 1972 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కష్టపడకుండా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, ఎస్సై శ్యామ్ సుందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్‌కుమార్

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామం మరియు ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న పట్టభద్రులను కలసి తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గణేష్ కుమార్ కోరారు.



## పూతరేకులు తయారీలో నకిలీ నెయ్యి

**- ఆత్రేయపురం పూతరేకులు తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు**

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పూతరేకుల తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 160 కేజీల నకిలీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పూతరేకులు తయారీలో కొద్దికాలంగా నకిలీ నెయ్యి ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారులు దాడులు నిర్వహించారు. కొన్ని షాపుల్లో దాడులు జరుగుతున్న విషయం తెలుసుకొని మరికొన్ని షాపుల యజమానులు తమ షాపులను మూసివేశారు.






మంగళవారం 18/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## వైసీపీ యువజన విభాగం బలోపేతం చేయాలి

**- జక్కంపూడి రాజాను కలిసిన సూర్యప్రకాష్, శ్రీకృష్ణ.**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్సార్‌సీపీ యువజన విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సూచించారు. వైఎస్సార్‌సీపీ డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పిల్లి సూర్యప్రకాష్, మండపేట నియోజకవర్గ అధ్యక్షునిగా నియమితులైన చోడే శ్రీకృష్ణలు సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, డాక్టర్స్ సెల్ జిల్లా కన్వీనర్ డా.చోడే సత్యకృష్ణలతో కలిసి రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్, శ్రీకృష్ణలకు రాజా అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను, ప్రతీ ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, మెగా డీఎస్సీ, నెలకు రూ.మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలను గాలికొదిలేసి యువతను మోసగించిన తీరును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్కాస్ రద్దు యోచన వెనక్కి తీసుకోండి

**- ఉద్యోగ భద్రత కల్పించండి - ఒప్పంద పారిశుధ్య కార్మికులు ఆందోళన**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆప్కాస్‌ను రద్దు చేసి ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేటు ఏజెన్సీల ద్వారా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయంతో మండపేట ఆప్కాస్ కింద పనిచేస్తున్న ఉద్యోగుల్లో తీవ్ర అభద్రత నెలకొంది. దీంతో మండపేట ఒప్పంద పారిశుధ్య కార్మికులు సోమవారం మునిసిపల్ కార్యలయం వద్ద మస్తర్ సమయంలో ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆప్కాస్‌లో విధులు నిర్వహిస్తున్న వారిని తొలగించాలంటే అందుకు బలమైన కారణాలు ఉండాలన్నారు. మూడు సార్లు షోకాజ్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగి ఇచ్చే జవాబు సంతృప్తికరంగా ఉన్నట్లయితే ఆ ఉద్యోగిని కొనసాగించాల్సి ఉంటుందన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేయాలనే మంత్రివర్గ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఏసిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబరు 2ను సవరించి అన్ని డిపార్టు మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీ స్, టీచర్స్ అండ్ వర్కర్స్, ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేతృత్వంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ నెల 24న సిఎం, డిప్యూటీ సిఎం, ఐటిశాఖ మంత్రులకు మెయిల్స్ ద్వారా వినతిపత్రాలు పంపాలని నిర్ణయించామన్నారు. మార్చి 10న కలెక్టరు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని ఆయా జెఏసిలు షెడ్యూల్ ప్రకటించాయన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు., గతంలో ప్రైవేట్ ఏజెన్సీల నిర్వహణలో సకాలంలో జీతాలు రాక ఇబ్బందులు పడిన సందర్భాలను ఉద్యోగులు గుర్తు చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కేటాయించే బడ్జెట్‌లో 18 శాతం జిఎస్‌టి పేరుతో ప్రభుత్వం వసూలు చేసుకుంటోందన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి నేరుగా జీతాలు చెల్లిస్తే జిఎస్‌టి కట్టన సరం లేదన్నారు. ఇదే సందర్భంలో ఆ 18 శాతం ఉద్యోగులకు చెల్లిస్తే ఆ మేరకు జీతాలు పెరుగుతాయని కార్మికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కోమరపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, పిట్టా శ్రీను, పెందుర్తి లో, బోచ్చా హరి, చిరంజీవి, సత్యనారాయణ, రాజు,గణేష్,ఆదిలక్ష్మి, హేమలత, మను, రత్నం, అప్పారావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఇద్దరికి తీవ్ర గాయాలు**



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఆలమూరు మండలం మడికి - దుళ్ల ఆర్ అండ్ బి కాలవ గట్ట రోడ్డుపై ఆలమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందరగా ఇద్దరికి తీవ్ర గాయాలై మరో ఇద్దరు పరారైనట్టు స్థానికులు తెలిపారు మృతుడు మరియు అతని భార్య కొత్తపేట మండలం మందపల్లి గ్రామము హెూండా మోటార్ సైకిల్ పై పెళ్లికి వెళ్లి అనంతరం మృతుని యొక్క సొంత గ్రామం కు వెళ్ళు సందర్భంలో మడికి వెళ్లే రోడ్డులో షణ్ముఖి నర్సరీ వద్ద వీరికి ఎదురుగా యమహా మోటార్ సైకిల్ పై వచ్చుచున్న ఆసామీ అజాగ్రత్తగా హార్న్ కొట్టకుండా నడుపుతూ వచ్చి గుద్దగా పై ఇద్దరకు గాయములైనట్టు వెంటనే పై ఇద్దరిని రాజమండ్రి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా అక్కడి నుండి మెరుగైన వైద్యం నిమిత్తం బుల్లినేని హాస్పిటల్‌కు తరలించిచుండగా మార్గమధ్యంలో గంట రాజు మరణించినట్లు ప్రస్తుతం అతని భార్య గొల్లినేని హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ పొందుతున్నట్లు ఫిర్యాదు రాగా కేసు నమోదు చేయడమైనది. యమహా మోటార్ సైకిల్ నడుపుతున్న ఆసములు కూడా గాయాలు అవ్వగా వారు కూడా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రాజమండ్రిలో ట్రీట్మెంట్ పొందుతున్నారు అని అలమూరు యస్ఐ తెలియజేశారు.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట, రామచంద్రపురం డివిజన్లోని 50 పోలింగ్ కేంద్రాల పోలింగ్ కేంద్రాలు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా విధులు సక్రమంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనీ మరియు మండపేట తాసిల్దార్ తేజేశ్వరరావు ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల శాసనమండలి పట్టభ ద్రుల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి కొత్తపేట,రామచంద్రపురం డివిజన్లోని 50 పోలింగ్ కేంద్రాల పోలింగ్ సిబ్బందికి సోమవారం మధ్యాహ్నం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక గోదావరి భవన్ నందు జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని సృష్టం చేశారు. ప్రిసైడింగ్ అధికారుల మార్గదర్శ కాలు, విధులు బాధ్య తలు పట్ల పూర్తి అవ గాహనను పెంపొందించుకోవాలన్నారు ఎలాంటి సందేహాలు ఉన్న ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి నివృత్తి చేసు కోవా లన్నారు. నిర్ణీత రిజిస్టర్లు పారాలను స్పష్టత కచ్చిత త్వంతో జాగ్రత్తగానింపి కవర్లలో పెట్టి సీల్డ్ వేసి సమర్పించాలన్నారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ అధికారులకు విధులు బాధ్యతలు పట్ల పూర్తి అవగాహనను కల్పించామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ ప్రక్రియ నిర్వ హణ తీరుతెన్నులు పట్ల అవగాహనను పెంపొందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను నిష్పక్ష పాతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి విజయ వంతం చేయాలన్నారు. శిక్షణా తరగతుల్లో ఓటు వేసే విధానంపై, పోలింగ్ సిబ్బంది నియామకం, పోలింగ్ మెటీరియల్స్, ముఖ్యమైన ఎన్నికల సామాగ్రి తనిఖీ, పోలింగ్ కేంద్రానికి చేరిన వెంటనే చేయాల్సిన విధులు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈ శిక్షణా కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ పిఓలు ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బంది హాజరయ్యారు అని తెలియజేశారు.

## పేరాబత్తుల రాజశేఖరంనికి మొదటి ప్రాధాన్యత
## ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట గోగివారిపేట ప్రియతమ శాసనసభ్యులు బండారు సత్యానంద రావు ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత



ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొత్తపేట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సమర్ధవంతంగా పని చేయాలి

**- యు.వెంకటేశ్వరరావు**



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ మండల ఎన్నిక సన్నాహక కమిటీ మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్వగృహమునందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి చికూరుమిల్లి శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ ఇల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మండల కమిటీపై దిశనిర్దేశం చేయగా, కన్వీనర్ సత్యనారాయణ పార్టీ ఇటీవల సాధించిన ప్రగతిని గూర్చి కార్యకర్తలను ఉద్దేశించి వివరించారు. అదేవిధంగా ఆత్రేయపురం మండల ఎన్నికల ఆర్వో అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఢిల్లీ సంచలన విజయం గూర్చి కార్యకర్తలకు వివరించారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన భారత విదేశాంగ విధానాల గురించి వివరించారు. అనంతరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ ఆత్రేయపురం మండల ప్రధాన కమిటీ ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా తాడాల సుబ్రహ్మణ్యం (పండు), యజ్ఞవరపు అప్పారావు, ఉపాధ్యక్షులుగా చంపాటి అనిల్ కృష్ణ వర్మ, కాళాబత్తుల రామ చంద్రన్, అల్లు శివరామకృష్ణ, కార్యదర్శులుగా మద్దూరి నిర్మల్ కుమార్, తణుకు కొండలరావు, అత్తిలి హరిబాబు, ప్రబల రవిశంకర్, మండల పతాధికారులుగా వానపల్లి సుబ్బారావు, చిటికెన రాంబాబు,మట్ట సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల కమిటీ సభ్యులందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా మండల ప్రధాన కమిటీలో నూతన బాధ్యతలతో కొనసాగుతారని, ఏ విధమైన బేధాభిప్రాయాలు లేకుండా గ్రామాల్లో కార్యకర్తలను, బూత్ కమిటీల సభ్యులను అందరినీ కలుపుకొని స్నేహభావంతో ముందుకు సాగాలని, మండలంలో పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సమర్థవంతంగా పని చేయాలని మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు తెలిపారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచాలి

**- మినీ సెంటర్లనీ మెయిన్‌సెంటర్లుగా గుర్తించాలి**





**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్ల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా రామచంద్రపురంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద ధర్నా చేసి సిడిపిఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి నూకల బల రామ్, రామచంద్రాపురం ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, దుర్గమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారంలో చొరవ చూపించాలని తక్షణమే గ్రాట్యుటి అమలు చేయాలని, పెరిగిన ధరలు అనుగొనంగా వేతనాలు పెంచాలని కోరారు. ఏళ్ల తరబడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయాలని పోరాటం చేస్తున్నఅప్పటికి ప్రభుత్వాలు చేస్తున్నామని చెప్తున్నారే గాని ఆచరణలో మెయిన్ సెంటర్లుగా చేయట్లేదని అన్నారు. తక్షణమే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయాలని, రకరకాల యాప్ ల వల్ల వర్కర్ల పై పని భారం విపరీతంగా పెరిగిందని.పని భారాన్ని తగ్గించి యాప్‌లన్ని ఒకే యాప్ గా తీసుకురావాలన్నారు. మెనూ చార్జీలను పెంపుదల చేసి ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అంగనవాడి పోరాటం చూసి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,గత ప్రభుత్వం హయాంలో రాసుకున్న మినిట్స్ లో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని అన్నారు. అంగనవాడి వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధపడుతున్నామని అన్నారు. ధర్నా అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ వరాహ లక్ష్మీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. వెంకట రత్నం, చంద్రకళ,జి శ్రీదేవి'కే దుర్గ,ఐ గోనతి దేవి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు

**ఆర్డీవో పి శ్రీకర్**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేనందున ప్రజలందరూ ఆందోళన చందవద్దని కొత్తపేట ఆర్డిఓ పి శ్రీధర్ తెలిపారు డివిజన్ పరిధిలో పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు మరియు కోళ్ల పెంపకం దారులతో బర్డ్ ఫ్లూపై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో వ్యాప్తి చెందకుండా పశువర్ధక శాఖ తీసుకుంటున్న చర్యలు గురించి అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కోళ్ల ఫారం యజమానులు పాల్గొన్నారు.



## వేళంగి గ్రామంలో వీరభద్రుని జాతర

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ కరప మండలం వేళంగి గ్రామంలో సోమవారం నాడు ఉదయం నుండి సాయంత్రం వరకు వీరభద్ర స్వామి భక్తులు మార్కెట్ సెంటర్ మెయిన్ రోడ్డు మీద ఉన్న వీరభద్ర స్వామి గుడి వద్ద వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి, వీరభద్రుడిని ఊరేగించారు. ఈ ఊరేగింపులో గ్రామం చుట్టూ ఉన్న అనేక గ్రామాల నుండి ప్రజలు వచ్చి పాల్గొనడం వల్ల, మెయిన్ రోడ్డు అంత జనసంద్రంగా మారి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. మందు కాల్పులు డబ్బులతో వీరభద్రస్వామిని ఘనంగా ఊగించారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి వేళంగి గ్రామంలో వీరభద్ర స్వామికి సంబరం చేయడం కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితిగా వస్తుంది. ఈ వీరభద్రుని సంబరంలో సుమారుగా 2000 మందికి పైగా పాల్గొంటారని వచ్చిన ప్రతి భక్తులకి మార్కెట్ సెంటర్ వద్ద భోజనం సదుపాయాలు ఏర్పాటు చేస్తారు.



### మండపేటలో
## రాజమండ్రి రోజ్ మిల్క్ షాప్ ప్రారంభం

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట పట్టణంలో వాణిమహాల్ వద్ద ఉన్న వి.వి.ఎస్.ఎస్.చౌదరి షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజమండ్రి రోజ్ మిల్క్ వారి ఫ్రాంచైజీ ను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, కొనగళ్ళ సత్యనారాయణ, జొన్నపల్లి సూర్యారావు, గడి రాంబాబు, బడుగు రత్నం రాజు, పాలచర్ల శిరీష్, బొడ్డు రామకృష్ణ, పిల్లా గణపతి, వంక మణి, తదితర్లు పాల్గొన్నారు.







## 2025-26 బడ్జెట్లో బిడ్డకి ఐదు పైసలే పెంచడం హాస్యాస్పదం

### - సమస్యల్ని పరిష్కరించాలంటూ అంగన్వాడీల ధర్నా



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2017 నుండి అంగన్వాడీ కేంద్రాల అనుబంధ పోషకాహారానికి నిధులు పెంచకపోగా ఈ 2025-26 వార్షిక బడ్జెట్లో ఒక్కొక్క బిడ్డకి ఐదు పైసలు చొప్పున పెంచడం హాస్యాస్పదంగా ఉందని శంఖవరం ఐసిడిఎస్ పథకం అంగన్వాడీల నాయకురాళ్ళు గెద్దం బుల్లమ్మ, బి.రత్నకుమారి, కె.రాజేశ్వరి, ఆశాజ్యోతి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశంలోని శ్రామిక మహిళలను మరొకసారి మోసం చేసింది. స్కీం వర్కర్లకు, ఆహార భద్రతకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, తమ కోర్కెలను నెరవేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ధర్నాలు చేసారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన ఈ ధర్నా ఆందోళన కార్యక్రమంలో పలు అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరంలోని ఐసిడిఎస్ కేంద్ర కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ ధర్నాలో సహచర అంగన్వాడీలను ఉద్దేశించి ఈ నాయకురాళ్ళు మాట్లాడారు. 2025-26 సంబంధించి ఐసిడిఎస్ కు కేవలం రూ. 21,960 కోట్లను కేటాయించారు. రూ. 150 కోట్లు పెరుగుదల ఉన్నట్లు కనబడినప్పటికీ ద్రవ్యోల్బణాన్ని పరిగణలో తీసుకుంటే బడ్జెట్ కేటాయింపులు వాస్తవ తగ్గుదల ఉంది. మన దేశంలో 37% మంది పిల్లలు ఎదుగుదల లేకుండా బాధపడుతున్నారు. 17% మంది బరువు తక్కువ ఉన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 8.8 లక్షలు మంది ఐదు సంవత్సరాలలో పిల్లలు మరణిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో భేటీ బచావో బేటి పడావో నినాదాలు గానే మిగిలాయని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయింది. అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 నుండి వేతనాలు పెంచలేదు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని చేసిన తీర్పు అమలు లేదు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు కూడా అమలకు ఈ బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి. గ్రాట్యూటీ కూడా అమలు చెయ్యాలి. రాష్ట్రంలోని మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గేమ్మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చెయ్యాలి. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకూ అమలు చేయాలి. సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలి. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు రూ. 20,000 లతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలి. పెండింగులో ఉన్న అంగన్వాడీ కేంద్రాల అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి. అన్ని యాప్ లనూ కలిపి ఒకే యాప్‌గా మార్పుచేయాలి. పెండింగులో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల్లోపు పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో ఉండాలని జీవోఇవ్వాలి. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని అంగన్వాడీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అందరు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదు

### - ఉడికించిన కోడి మాంసం, గుడ్లు తినొచ్చు - బర్డ్ ఫ్లూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండండి
### - పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి కాకర్ల ప్రసాద్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడం, వ్యాప్తిపై ప్రజలు అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల పశువైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కాకర్ల ప్రసాద్ పిలుపును ఇచ్చారు. ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరూ బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి పట్ల ఆందోళన చెందుతూ ఉన్నారు. ఈ బర్డ్ ఫ్లూ అనే వ్యాధి మన రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రమే నిర్ధారణ అయినది. ఇంత వరకు కాకినాడ జిల్లాలో ఎక్కడ నిర్ధారణ కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. శంఖవరం మండలానికి సమీప మండలం చెందుర్తి గ్రామంలో కొంత మేరకు కోళ్లు చనిపోయినట్లుగా తెలిసినది. వాటికి సంబంధించిన నమూనాలను సోమవారం పశు సంవర్ధక శాఖ వ్యాధి నిర్ధారణ విభాగం సిబ్బంది నమూనాలను సేకరించిందని, వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కు పంపారని వెల్లడించారు. ఈ నేపధ్యంలో శంఖవరం మండలంలోని అన్ని కోళ్ల ఫారాల రైతులతో మాట్లాడి ఆయా గ్రామాల్లోని పశుసంవర్ధక శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి మండలంలో ఉన్న కోళ్ల ఫారాలలోకి బయట వ్యక్తులను అనుమతించకుండా, లోపలి వ్యక్తులను బయటకు రాకుండా బయో సెక్యూరిటీ నిబంధనలను పాటించ వలసినదిగానూ, ఎక్కడైనా కోళ్లు చనిపోయి నట్లయితే వెంటనే సమాచారం అందించ వలసినదిగానూ ఆదేశించాం అన్నారు. ఈ బర్డ్ ఫ్లూవ్యాధి వ్యాప్తి వల్ల ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి పశుసంవర్ధక శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉడికించిన కోడి మాంసం, కోడిగుడ్లు తినడం వల్ల ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకదని ప్రజలు అందరికీ అవగాహన కల్పించడం ద్వారా వారిలో నెలకొన్న భయాందోళనలను తొలగించడానికి శాఖాపరంగా కృషి చేస్తున్నాం అన్నారు. చనిపోయిన కోళ్లను ఎవరైనా విక్రయించినా, బహిరంగ ప్రదేశాల్లో పారవేసినా వెంటనే తమకు తెలపాలని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి ఇన్ఫ్లుఎంజా వైరస్ వలన సోకుతుంది. వ్యాధి సోకిన కోళ్లు శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులకు గురై చనిపోతాయి. ఈ వ్యాధి గాలి ద్వారా ఒక చోట నుంచి ఇంకొక చోటకి సోకుతుంది. ముఖ్యంగా కోళ్ల ఫారాల్లో పనిచేసే వారి ద్వారా ఒక చోట నుంచి ఇంకొక చోటికి వ్యాప్తి చెందుతుంది. కాకులు, గ్రద్దలు వంటి పక్షులు వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను ఒక చోట నుంచి ఇంకొక చోటకి తీసుకు వెళ్లడం ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి మనుషులలో ఎటువంటి తీవ్రమైన లక్షణాలను చూపించదు. కేవలం కోళ్ల ఫారాల్లో పని చేసే కూలీలు, సిబ్బందికి మాత్రం అరుదుగా సోకే అవకాశం ఉన్నది. జలుబు దగ్గు వంటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి. ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని శంఖవరం మండల పశువైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కాకర్ల ప్రసాద్ ప్రజలకు పిలుపును ఇచ్చారు.

### నేటి నుంచి వారం పాటు
## 'సాల్ట్' పథకం శిక్షణ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సపోర్టింగ్ ఆంధ్రస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (సాల్ట్) పథకం 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్స్ కోర్స్ శిక్షణను మంగళవారం నుంచి నిర్వహిస్తున్నామని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడి మండలాల ఐసిడిఎస్ సిడిపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసారు. అంగన్వాడి టీచర్స్ కి ప్రీస్కూల్స్ ను బలోపేతం చేయడానికి రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ, మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమశాఖ, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధక మండలి సంయుక్తంగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నాయి అన్నారు. శంఖవరం మండల విద్యాశాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ అధ్యక్షతన తన ఆధ్వర్యంలో శంఖవరం ఐసిడిఎస్ పరిధిలోని 56 మంది అంగన్వాడీ కార్యకర్తలకు కలిపి శంఖవరం మండలం కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరు రోజుల పాటు ఈ శిక్షణను ఇస్తున్నట్లు పద్మావతి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయిలో ఎంపిక చేసిన 1,344 జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ఈ శిక్షణ మొదటి విడత గుంపునకు 18 నుంచి 20 వరకూ, రెండో విడత గుంపునకు 22 నుంచి 25 వరకూ నిర్వహిస్తామని శంఖవరం, రౌతులపూడి మండలాల ఐసిడిఎస్ సిడిపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి ఆ ప్రకటనలో వెల్లడించారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించండి

### - కూటమి నాయకులు ప్రచారం



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ తూర్పు గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని సోమవారం యెంట్రుకోన గ్రామ పంచాయతీ ఫరిది లో యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీను మరియు ఎన్డి ఏ కూటమి నాయకులు ఎమ్మెల్సీ ఓటర్లు ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ ఎన్‌డిఏ కూటమి నాయకులు నార్గన శ్రీనివాసరావు జనసేన గ్రామ కమిటీ వర్రే సూరిబాబు వంగా దొరయ్య నాయుడు తిక్కిరెడ్డి బాబురావు మొల్లేటి జయరాం వాసర్ల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## చిచ్చర పిడుగు బాలుడుకు గ్రామీణ శాసనసభ్యులు నానాజీ ప్రశంసలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఫిబ్రవరి 1 నుండి 5 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో మూడు మెడల్స్ సాధించిన కరప మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన యాళ్ళ సురేష్ కుమార్ పై కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రశంసలు కురిపిస్తూ జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో తెలిసేలా చేసిన సురేష్ కుమార్ ను అభినందించారు. న్యూఢిల్లీలో ఫోర్త్ వ్యాకో ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ కేడి జాదవ్ ఇండోర్ స్టేడియంలో లైట్ మరియు లైట్ కాంటాక్ట్ విభాగంలో ఏడో తరగతి చదువుతున్న సురేష్ కుమార్ కు క్రియేటివ్ పోలోలో గోల్డ్ మెడల్ మరియు అలాగే లైట్ కాంటాక్ట్ విభాగంలో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు సాధించిన పథకాలతో సురేష్‌కుమార్ తన తండ్రి యాళ్ళ అంజిబాబుతో కలిసి కాకినాడ రూరల్ ఎమ్మెల్యేని కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదువుతో పాటు ఆటలు కూడా తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహించాలని తెలియజేస్తూ సురేష్‌కుమార్‌కు 10000 నగదు బహూరించుటకు సంసిద్ధతను తెలియజేసి అంజిబాబును అభినందించారు. క్రీడలు శరీర ధృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. కాకినాడ శాసనసభ్యులు పంతం నానాజీ కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని పిల్లల ఒత్తిడి మానసిక ఆందోళన లేని విద్య విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు దోహద పడుతుందన్నారు. ఈ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ కి రామచంద్రాపురం కి చెందిన యండమూరి అంజనీ కుమార్ సిహెచ్ వినయ్ కుమార్ రింగ్ రిఫ్రీగా, కోచ్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్తు జిల్లా మాజీ కార్యదర్శి వెలుగుబంట్ల శ్రీనివాస్, గ్రామ జనసేన అధ్యక్షులు బత్తుల సతీష్ కుమార్, వెలుగుబంట్ల రామకృష్ణ,వెలుగుబంట్ల పవన్ పాల్గొన్నారు.

## 'మీ భూమి' అంతర్జాలంలో భూములు మాయం..!

### - తహసీల్దారుకు మొర పెట్టుకున్న గిరిజనులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కొండపోడు పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, వాటికి ఖాతా నెంబర్లూ ఉన్నాయి. భూములు కూడా లబ్ధిదారుల స్వాధీనం, హక్కు, సాగులోనే ఉన్నాయి. అయితే ఈ భూముల వివరాలు మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ భూమి అంతర్జాల అనువర్తనంలో మాత్రం కనిపించడం లేదు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం పంచాయతీ పరిధిలోని సిద్దివారిపాలెం, శృంగధార, యరకాపురం, అంకంపాలెం, పెదమల్లాపురం గిరిజన గ్రామాల్లోని రైతులు తాహసిల్దారుకు సోమవారం మొర పెట్టుకున్నారు. ఈ గ్రామాల నుంచి 100 మంది మహిళా, పురుష భాదితులు అందరూ కలిసి మండల కేంద్రం శంఖవరం తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని జిల్లా టెలికమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు, శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) సంయుక్త నేతృత్వంలో తాహసిల్దార్ అల్లాడి తాతారావుకు తమ గోడును వినిపించారు. వారంతా ఉమ్మడిగా అర్జీలను సమర్పించారు. విషయాన్ని విని, అర్జీలను కూలంకషంగా పరిశీలించిన తాహసిల్దార్ ప్రతిస్పందిస్తూ అసలు పట్టాల నకళ్ళతో ప్రతీ ఒక్కరూ విడివిడిగా దరఖాస్తు చేయాలనీ, ఆధారాలు లేకుండా కండగుత్తగా దరఖాస్తు చేస్తే ఎవరికి ప్రభుత్వం ఇచ్చిందో , ఎవరికి ఇవ్వలేదో తమకు తెలియదని తెలిపారు. పూర్వం దస్త్రాల ప్రకారం విచారణ అనంతరం నిర్ధారణ అయిన రైతుల భూముల వివరాలను ఖచ్చితంగా అంతర్జాలంలో పొందుపరచి న్యాయం చేస్తామని తాహసిల్దార్ అల్లాడి తాతారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దక్షణ మద్య రైల్వే వినియోగదారులు సలహా మండలి సభ్యులు గోర్లి నాగేశ్వరరావు, జర్తా సరస్వతి, లోతా వెంకటరమణ, ఆపూరి నాగేశ్వరరావు, బొడ్డపల్లి రాజ్ కూమార్, ఆపూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ప్రైవేట్ జేపీసీ ఆత్మీయసదస్సులో ముఖ్య అతిథిగా
## కాకినాడ రూరల్ శాసనసభ్యులు నానాజీ




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ కళాశాలల, పాఠశాలల జేపీసీ మరియు అధికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ హబీబ్ బాషా ఆధ్వర్యంలో కాకినాడ బాల చెరువు సెంటర్ దగ్గరలో ఉన్న వెంకీ రెసిడెన్సీ లో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఅభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మద్దతు తెలుపుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పాల్గొన్నారు. ఈయన మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్లు కలిగిన పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో మొదట ప్రాధాన్యత ఓటు 1 వ నెంబర్ వ్రాసి రాజశేఖరకి ఓటు వేయాలని కోరరు. పేరాబత్తుల రాజశేఖర్, ఆదిత్య విద్యా కళాశాలల చైర్మన్ శేషారెడ్డి తోపాటు ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యం వారు, స్కూల్స్ యాజమాన్యం వారు, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడలరేవులో శ్రీ సీతారామస్వామి వారి పునఃప్రతిష్ట

### - ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం, ధ్వజస్తంభ, ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం అగ్రహారం లో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న శ్రీ సీతారామ స్వామి వారి ఆలయాన్ని తొలగించి నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. నూతనంగా అద్భుతం గా నిర్మించిన ఆలయం లో పలువురు వేద పండితులు ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు హెూమాలు నిర్వహించి సోమవారం శ్రీ సీతారామ స్వామి వారి నూతన విగ్రహం తొ పాటు గా ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు మరియు ధ్వజస్తంభం, ఆలయ శిఖర ప్రతిష్ట మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ని దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం లో భక్తులు అందరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## కోరుకొండ సరస్వతి కృష్ణవేణికి జిల్లా ర్యాంక్



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ 5వ తరగతి విద్యార్థిని మాతా కృష్ణవేణి డిసెంబర్ 28న జరిగిన సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సివిరామన్ టాలెంట్ టెస్ట్ లో మెరుగైన ప్రతిభకనబరిచి జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిందని కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ తేదీన హైదరాబాద్-నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లో లలితకళా తోరణం నందు జరిగిన "యంగ్ జీనియస్" అవార్డు ప్రోగ్రాం నందు అతిరథ మహారథుల సమక్షంలో సినీ కళాకారుడు రావు రమేష్ చేతులమీదుగా కృష్ణవేణి అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.కృష్ణవేణిని కరస్పాండెంట్ పెనకటి గంగాధరరావు,వైస్ ప్రిన్సిపాల్ నాళం దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ప్రభావతి,భవాని,భరత్,దేవి,ప్రసన్న తదితర ఉపాధ్యాయబృందం అభినందించారు.

## ఎఫ్.బి.జి.ఎల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిమ మందిరంలో అభిషేక ఆశీర్వాద కూడిక




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: ప్రతి నెల మూడవ బుధవారం సాయంత్రం 6 గంటలకు మహిమ మందిరము నందు ఎఫ్.బి.జి.ఎల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కోటికేశవరం గ్రామంలో అభిషేక ఆశీర్వాద పండుగ వేదికలు జరుగుతున్నాయని ఎఫ్.బి.జి.ఎల్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ వి.రాజు జోషియా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రెవరెండ్ రాజు జోషియామాట్లాడుతూ అభిష క్తులైన దైవజనులచే దేవుని వాక్యం అందించబడుతుందని,రోగులకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించ బడుతున్నాయని తెలియజేశారు. దూర ప్రాంతంనుండి వచ్చిన సేవకులకు, విశ్వాసులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అందరినీ ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తున్నా మని ఈ ఆశీర్వాద కూడిక ద్వారా దైవ సేవకులు విశ్వాసులు ఆశీర్వాదాలు పొందుకోవాలని రాజు జోషియా తెలియజేశారు.



## మండల కమిటీలు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలి



**- జిల్లా అధ్యక్షుడు పిక్కిన నాగేంద్ర**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి 2వ మండల అధ్యక్షురాలు అధికారి లక్ష్మీ ఆధ్వర్యంలో మండల ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక ఆర్టీసీకాలనీలో బిజెపి సీనియర్ నాయకులు పైబోయిన సురేంద్ర గృహం వద్ద నిర్వహించడం జరిగింది. ఉపాధ్య క్షులుగా ఏ ఎల్ జి బి లక్ష్మణ్ రావు, మల్లిడి శ్రీనివాస్ రెడ్డి, పైబోయిన రాజరాజేశ్వరి, ఆర్. వి రాఘ వరావు, కొప్పుల శశిధర్, వాసంశెట్టి వెంకట్రావు, కార్యదర్శులుగా కే కృష్ణమోహన్ ఆదిమూలంహరి, గుర్రం వరలక్ష్మి, మల్లిడి సుబ్బలక్ష్మి, రచనాతివారి, గుబ్బల సంగీత, బిల్లావాణి, ప్రధాన కార్యదర్శులు గా నిడమర్తి వెంకట్,గొయ్య మాధవి, కోశాధికారిగా వై వి పి వెంకటేశ్వరరావు,ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిథి గా జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి పాటుప డాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బూరా రామచంద్రరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక,సిటీ కో కన్వీనర్ రత్నా రెడ్డి ,నూతన కమిటీని అభినందించి బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని ప్రసంగించారు. కొత్తపల్లి గీత, పాతూరు రవిశంకర్, పేరిచర్ల సూర్యప్రభ, పై బోయిన సురేంద్ర, అట్లూరి సత్యనారాయణ,మానే ఉమాదేవి, సుంకర బాలు, నిడపర్తి భానుమతి, ఆదిమూలం మురళి పలువురు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక అక్రమ తవ్వకాలు అధికారులు అరికట్టాలి

- రోడ్డున పడ్డ 10 వేల కుటుంబాలు
- అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న అధికార యంత్రాంగం
- డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలన నదిపైల నిర్మించిన బ్రిడ్జిలకు పెనుముప్పు
- కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించిన బోట్ మెన్స్ సొసైటీల కార్మికులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక అక్రమ తవ్వకాల అధికారులు అరికట్టాలి అని జై భీమ్ దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు చోళ్ళ రాజు పేర్కొన్నారు. సోమవారం బోట్స్ మెన్స్ సొసైటీ కార్మికులతో కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు రవాణాలో గత వైసిపి ప్రభుత్వం కంటే, కూటమి ప్రభుత్వం మించిపోయిందని విమర్శించారు. బోట్స్ మెన్స్ సొసైటీ కార్మికులతో ఇసుక తవ్వకాలు జరిపితే రెండు మూడు అడుగులు మాత్రమే ఇసుక తవ్వకాలు జరుగుతాయని, అయితే అధికార పార్టీ నాయకులు డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలు నిర్వహించడం వలన 40 అడుగులు లోతుగా తవ్వకాలు జరుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పర్యావరణానికి విఘాతం కలిగించే విధంగా ఇసుక తవ్వకాలు జరపడం వల్ల గోదావరి నదిపై నిర్మించిన బ్రిడ్జిలకు, ఆనకట్టకు పెను ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆరు నెలల క్రితం గమన్ బ్రిడ్జి పిల్లర్ కు ప్రమాదం పొంచి ఉండడంతో రాకపోకలు తాత్కాలికంగా నిలువేశారని తెలిపారు. అలాగే రోడ్ కం రైల్వే బ్రిడ్జి కూడా పిల్లర్లు బలహీనపడ్డాయని తెలిపారు. డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరపడం వలన గోదావరి నది లో 40 అడుగుల లోతు వరకు గోతులు ఏర్పడడంతో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు మృత్యువాత పడుతున్నారని వివరించారు. డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలు వెంటనే నిలుపుదల చేసి బోట్స్ మెన్ సొసైటీ కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలు నిర్వహించడం వల్ల ఉపాధి కోల్పోయిన 10 వేల కుటుంబాలు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో లేబర్ యూనియన్ నాయకులు వారా ప్రభాకర్, దేవన వెంకటకృష్ణ,శ్రీకృష్ణ దేవరాయల ఇసుక బోట్స్ మెన్ సొసైటీ నాయకులు మామిడి కృష్ణ, మట్టపర్తి శ్రీను,పెంకే నాగరాజు, బొంబోతూ సతీష్,కుక్కల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### 23న శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి వారి

## దివ్య కల్యాణ మహోత్సవం

**ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.లక్ష్మీభాయి పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలోని కోటిలింగాల పేటలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి, శ్రీ భువనేశ్వరి అమ్మ వార్ల దివ్య కల్యాణ మహోత్సవం ఈ నెల 23వ తేదీ రాత్రి 8 గంటలకు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈ విషయాన్ని ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీస్వామి వారి కల్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవస్థానం కార్యనిర్వ హణాధికారి ఆర్.లక్ష్మీభాయి వెల్లడించారు. తొలుత స్వామి వారి కల్యాణ మహోత్సవ వివరాలతో కూడిన పోస్టర్ ను భక్తుల సమక్షంలో ఆమె ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో భాగంగా 23వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటలకు స్వామి వారికి, అమ్మ వారికి మంగళ స్నానం,పెండ్లి కుమారుణ్ణి, పెండ్లి కుమార్తెను చేయడం,గణపతి పూజ, ధ్వజారోహణం, అంకురార్పణ, బలి హరిణ జరుగుతాయని తెలిపారు.అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామి వారి గ్రామోత్సవం, సాయంత్రం 6 గంటలకు శ్రీ స్వామి వారి అగ్ని ప్రతిష్టాపన ,అనంతరం దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. 24 వ తేదీ,25 వ తేదీలలో శ్రీ స్వామి వారికి అభిషేకాలు, అమ్మ వారికి కుంకుమ పూజలు, జరుగుతాయని చెప్పారు. కాగా ఈ నెల 26వ తేదీ మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారికి విశేష అభిషేకాలు, కుంకుమ పూజలు, అనంతరం సర్వ దర్శనం ఉంటుందని వివరించారు. అదే రోజు మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవం జరుగుతుందని తెలిపారు.భక్తుల సహకారంతో జరుగుతున్న స్వామి వారి కల్యాణ మహోత్సవానికి భక్తులు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఇ.వో ఆర్.లక్ష్మి భాయి విజ్ఞప్తి చేశారు.

## యూనియన్ నూతన రేట్లు విధానం కచ్చితంగా అమలు చెయ్యాలి

**2025 నుండి స్పెషల్ డ్రైవ్ చేస్తున్నారు**
**సభ్యులు గమనించాలి, లేనిపక్షంలో యూనియన్ తగు చర్యలకు సిద్ధం**
**ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు కలిగివుండాలి**
**బొజ్జ రామకృష్ణ, ఆశపు శ్రీనివాస్**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 2025 నుంచి నూతన రేట్లు విధానం కచ్చితంగా పాటించాలి అని అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ,సెక్రెటరీ ఆశపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణ, శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర జనవరి 2025 నుండి నూతన రెట్లు విధానం అమలు తెచ్చాము కనుక యూనియన్ సభ్యులు ప్రతిఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలి, కానీ, కొంతమంది ఎలక్ట్రికల్ సోదరులు రేట్లును తగ్గించేసి ఇంకా దిగజార్చు పనిచేస్తూ ఉన్నారు.కాబట్టి యూనియన్ వారు రేట్లు నిర్వహించినటువంటి వాటిని కచ్చితంగా అమలు చేయాలని అలాగే బిల్డింగ్ లో ఎలక్ట్రికల్ సంబంధించి షిప్పింగ్ అనగా గాళ్లు కొట్టేవారు కూడా ప్రతి ఒక్కరూ కూడా గుర్తింపు కార్డు ధరించి కచ్చితంగా ఉండాలి.. లేనియెడల పనులు నిలుపుదల చేయడం జరుగుతాది,ఎలక్ట్రికల్ సోదరులు కూడా ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఉండవలెను, మేము స్పెషల్ డ్రైవ్ చేయబడుచున్నది ప్రతి బిల్డింగ్ వద్దకు వస్తారు, కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరు కూడా యూనియన్ గుర్తింప కార్డు ధరించుకొని పనిచేయవలెను రేట్లు విధానంలో భాగంగా ప్రతి ఒక్కరు యూనియన్ రేట్లు కట్టుబడి పని చేయాలని సభ్యులను కోరారు.

## ప్రేమ ఎప్పటికీ సజీవమే..

**- లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.వి.శ్రీనివాస్**



**బోలక్ పూర్ , విశ్వం వాయిస్ న్యూస్:** ప్రేమ ఎప్పటికీ సజీవమేనని లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.వి.శ్రీనివాస్ అన్నారు. వాలెంటైన్స్ డే ఫిబ్రవరి 14,సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బోలక్ పూర్ లో ఎస్సీ బాలికల వసతి గృహం లో ప్రేమ- ఆకర్షణ పై వ్యాస రచన పోటీలు నిర్వహించి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డా.వి.శ్రీనివాస్, గౌరవ అతిథిగా సి.హెచ్.గోపాల్ కృష్ణ , ఎండీ.వెంకటేశ్వరరావు, జి.కృష్ణవేణి, జయశ్రీ ,శోభా రాణి,డా.హిప్నో పద్మా కమలాకర్ పాల్గొని, క్యారం బోర్డు, స్కిప్పింగ్ రోప్, కథలు పుస్తకాలు, బహుమతులు ప్రదానం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లా డుతూ ప్రేమ అనేది కాలానుగుణంగా మారిపో దన్నారు. కాలం ఎంత మారినా, పరిస్థితులు ఎలా ఉన్నా ప్రేమ మాత్రమే మానవ సంబంధాలను బలపరచగల శక్తి గల దన్నారు.నమ్మకాన్ని, అన ంరాగాన్ని, గౌరవాన్ని కాపాడేది ప్రేమే నన్నారు. ప్రేమ అంటే కేవలం ఆకర్షణ మాత్రమే కాదన్నారు .అది విశ్వాసంతో నిండిన పరిపూర్ణ భావోద్వేగ మన్నారు. ప్రేమను గౌరవించడం, పరస్పర నమ్మకంతో జీవిస్తే అనుబంధాలు బలపడతాయని తెలిపారు. ప్రేమ తో జీవితాన్ని అర్థవంతంగా మలచుకోవాలని చెప్పారు. చాలా చక్కగా రాసిన బాలలకు శుభాకాంక్షలు తెలిపారు. రీజనల్ సెక్రటరీ సి.హెచ్.గోపాల్ కృష్ణ , మాట్లాడుతూ ప్రేమ పేరుతో ఒత్తిళ్లు, అనవసరమైన బంధాలకు లోను కావద్దన్నారు. ఈ వయస్సులో ప్రేమ కంటే చదువు, వ్యక్తిత్వ వికాసం ముఖ్యమన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ టీనేజ్ లో అమ్మాయిలు తొందరగా ఆకర్షణకు లోనవుతుంటారన్నా రు. ప్రేమోన్మాదుల వేదింపులు ఉంటే మీ బాధను తల్లిదండ్రులతో చెప్పాలని తెలిపారు. అమ్మాయిలు మీకు ఏ సమస్యా ఉన్నా ఈ నెంబర్ " 93900 44031 " కి ఫోన్ చేసి మాట్లాడ వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ సి.హెచ్.గోపాల్ కృష్ణ, జి.కృష్ణవేణి,జయశ్రీ ,డా.హిప్నో పద్మా కమలాకర్, వసతి గృహం హెడ్ భాను ప్రియ పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక పేద విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలి

- మూడు బకాయిలను వెంటనే చెల్లించాలి
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పేద దిగువ మధ్యతరగతి విద్యార్థులు మెడికల్, ఇంజనీరింగ్ చదివేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమల్లోకి తెచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత సీఎం జగన్ మోహన్ రెడ్డి 2023-24 విద్యాసంవత్సరంలో మూడు బకాయిలు చెల్లించలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా 2024-25 విద్యా సంవత్సరంలో ఫీజు రీయింబర్స్మెంట్ సొమ్ము విడదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చదువు పూర్తయిన విద్యార్థులు ఫీజు చెల్లించక పోవడంతో ఆయా కళాశాలలు వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని చెప్పారు.దీంతో విద్యార్థులు పై చదువులు చదవలేక, ఉద్యోగాలకు అప్లై చేయలేక సతమతమవుతున్నారని విచారం వ్యక్తంచేశారు. వైఎస్ కొడుకు అయి ఉండి జగన్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడిచారని విమర్శించారు.ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి తక్షణం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని టి.కె.కోరారు. విలేకర్ల సమావేశంలో అబ్దుల్లా షరీఫ్, కిషోర్ కుమార్ జైన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన శక్తి ద్వారా పరిశుభ్రమైన పర్యావరణాన్ని సాధిద్దాం

**- ఓఎన్జీసి ఎసెట్ మేనేజర్ శాంతానుదాస్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛమైన శక్తి,పర్యావరణ అనుకూల పరిశుభ్రమైన పునరుత్పాదక లను వినియోగించుకుంటూ భావితరాలను కాపాడుకుందాం అని ఓఎన్జీసి రాజమండ్రి ఎసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎసెట్ మేనేజర్ శాంతానుదాస్ అన్నారు. ఆదివారం ఉదయం హరిత మరియు స్వచ్ఛ మైన శక్తి ద్వారా పరిశుభ్రమైన పర్యావరణాన్ని సాధిద్దాం అనే థీమ్తో ఓఎన్జీసి రాజమండ్రి ఎసెట్ ఆధ్వర్యంలో గెయిల్ కార్యాలయం నుంచి ఓఎన్జీసి రాజమండ్రి ఎసెట్ కార్యాలయం వరకు వాక్థాన్ నిర్వహించారు. ఈవాక్థాన్ను ఓఎన్జీసి ఎసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతానుదాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరుల వినియోగం పెరుగు తుండడంతో భవిష్యత్తులో వాటి కొరత తీవ్రంగా ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీన్ని దృలో ఉంచుకొని భారత ప్రభుత్వ ఇంధన వనరుల శాఖ 2030 నాటికి 500 గెగావాట్ల పునరుత్పాదక ఇంధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా ఓఎన్జిసి పది మెగావాట్ల ఇంధన సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. రాజమండ్రి ఎసెట్ పరిధిలోని రాజమండ్రి తాటిపాక లో ఇప్పటికే సౌర విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నామన్నారు. పర్యావరణ అనుకూల ఇంధన వినియో గంలో భాగంగా పవన విద్యుత్తును కూడా వినియోగంలోకి త్వరలో తీసుకు వస్తున్నట్లు తెలిపారు. దీనిపై అవ గాహన కల్పించేందుకు అసట్ పరిధిలోని వివిధ కళాశాలలు పాఠశాలలలో విద్యార్థులకు అవ గాహన కల్పిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఓఎన్జీసి ఉద్యో గులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఎం పి అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ సర్వసభ్య సమావేశం స్థానిక ఏవి అప్పారావు రోడ్ లో ఉన్న శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రాంగణంలో జరిగింది. సమావేశానికి రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు ఎస్.కె ఇమామ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. రాష్ట్ర సంఘ గౌరవ సలహా దారులు ఆకాశం గౌరీష్ బాబు, కోశాధికారి పివి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నా బత్తుల శ్రీనివాసరావు సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాసరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో సంఘ భవన నిర్మాణం, సభ్యులు తమ వృత్తిని ప్రాథమిక స్థాయిలోనే నిర్వహించాలనే అంశంపై చర్చ జరిగింది. శ్రీకర ఆసుపత్రి అధినేతలు, ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ అఖిల్ దాడి రోబోటిక్ సర్జరీ ల గురించి అవగాహన కల్పించారు. శ్రీకర ఆసుపత్రిలో ఆరు రోబోటిక్స్ ఉన్నాయని, దక్షిణ భారతదేశంలో 2వ అత్యధిక కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు అందించిన ఆసుపత్రిగా శ్రీకర ఆసుపత్రి పేరుగాంచిందన్నారు. డాక్టర్ జి.రోహిత్ కుమార్, డాక్టర్ ఎన్.జె.పృథ్వీ కృష్ణ సభ్యులకు వైద్య విజ్ఞానాన్ని అందించారు. సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా సంఘ ఉపాధ్య క్షుడు ఎం వివి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దబ్బాడ రాంబాబు, కోశాధికారి అంజి బాబు, పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి టి. రామాంజ నేయులు, రాజమండ్రి నగర శాఖ అధ్యక్షుడు వి.బాలకృష్ణ, కార్యదర్శి వి.ప్రసాద్ బాబు, కోశాధికారి జగదీష్, రూరల్ సంఘ అధ్యక్షుడు ఎస్ కె సిద్దు, కార్యదర్శి పివి వెంకటేశ్వరరావు, కోశాధికారి ఈశ్వర ప్రభు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అత్యధికంగా పాల్గొన్నారు.

## కాకినాడలో నూతన శాఖను ప్రారంభించిన ఐసిఐసిఐ బ్యాంక్

**- ప్రజలకు 24X7 అందుబాటులో ఉండే ఎటిఎం ఉంది**




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఐసిఐసిఐ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ స్థానిక వెంకట్ నగర్లో తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నగరంలో బ్యాంకు నాల్గవ శాఖ అయిన ఈ శాఖలో ఎటిఎం సౌకర్యం కూడా ఉంది. కాకినాడ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ సగిలి షాన్ మోహన్, ఐ.ఎ.ఎస్.ఈ శాఖ ను ప్రారంభించారు.ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు, స్థిం, పునరావృత డిపాజిట్లు, వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం,ఆటో రుణం, విద్యా రుణం వంటి రుణాలతో పాటు చెల్లింపు ,కార్డ్ సేవలతో సహా సమగ్ర శ్రేణి ఖాతాలు, డిపాజిట్లను అంది స్తుంది. ఇది తమ ప్రాంగణంలో లాకర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. ఇది సోమ వారం నుండి శుక్రవారం వరకు, నెలలో మొదటి, మూడవ, ఐదవ శనివారాల్లో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పనిచేస్తుంది. ఈ శాఖ ట్యాబ్బ్యాంకింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది, ఇది ఒక ఉద్యోగి ద్వారా కస్టమర్ ఉన్న ప్రదేశంలో టాబ్లెట్ పరికరం ద్వారా దాదాపు 100 సేవలను అందిస్తుంది. ఈ సేవలలో ఖాతాలు తెరవడం, ఫిక్స్ డ్ డిపాజిట, చెక్ బుక్ అభ్యర్థనను సేకరిం చడం, ఇ-స్టేట్మెంట్లను రూపొందించడం, చిరు నామా మార్పు మొదలైనవి ఉన్నాయి. ఆంధ్ర ప్రదే శ్లో 250 కి పైగా శాఖలు, 500 కి పైగా ఎటిఎంలు, నగదు రీసైక్లింగ్ యం త్రాలు (సి ఆర్ ఎంలు)ను ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉంది.

ఐసిఐసిఐ బ్యాంక్తమ పెద్ద విస్తృత శ్రేణికస్ట మర్లకు తమ బ్రాంచ్లు, ఎటిఎంలు, కాల్ సెంటర్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ (www.icicibank.com) మొబైల్ బ్యాంకింగ్ బహుళ-ఛానల్ డెలివరీ నెట్వర్క్ ద్వారా సేవలను అందిస్తుంది.

## పురుషోత్తపట్నంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో టిడిపి నాయకులు ఉభయగోదావరి జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27 వ తారీఖున జరుగనై యుండగా ఉభయ గోదావరి జిల్లాల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పురుషోత్తపట్నం గ్రామంలో ఎం.పి.పి.యు.పి స్కూల్లోను, గ్రామంలో గల గ్రాడ్యుయేట్ వోటర్ల వద్దకు టిడిపి నాయకులు వెల్లి కరపత్రాలు అందించి వారి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్(రాజు), చెరుకూరి వీరబాబు,వేములపల్లి గంగరాజు, యనమదల కిట్టు,

# మహాశివరాత్రికి ముస్తాబవుతున్న కుమారస్వామి గుట్ట సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం లో మర్రిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న కుమారస్వామి గుట్టపై వెలిసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం శివరాత్రికి రంగులు వేసి ముస్తాబు అవుతుంది. ప్రతియేట శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఇక్కడ జరిగే జాతరఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయమునకు ఎంతో పురాణ చరిత్ర కలదు. ఈ ఆలయము ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉన్నది. శివరాత్రి సందర్భంగా ఆలయంకు రంగులు వేస్తున్నామని ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ సాయిబాబా తెలిపారు.

# తహసీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘం నాయకులు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 22/2025) నాయకులు చింతూరు తహసీల్దార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా సోమవారం నాడు కలవడం జరిగింది.అనంతరం కార్యనిర్వాహక సభ్యులు చింతూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం కొరకు స్థలం ఇప్పించ వలసినదిగా కోరడం జరిగింది.

అందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అధ్యక్షులు మెల్లెం నాగేంద్ర,లాడే శ్రీనివాసరావు,నక్కా రజని కుమార్,గౌరవ అధ్యక్షులు సాగర్,పత్రా రమేష్,ట్రజరర్ గుండెపోగు శ్రీనివాస్, పత్రా జీవరత్నం, కట్టా శ్రీను, కట్టా రామకృష్ణ,వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేర రహిత సమాజం కై గ్రామ కమిటీలను నియమించండి

**ఆంధ్రప్రదేశ్ లో నిఘా సంస్థల పనితీరును మెరుగు పరచాలి .**
**పోలీస్ శాఖ నుండి "అవినతి నిరోదక శాఖ" ను వేరు చేయండి..**
**రాజకీయ ఒత్తిడి లేని పోలీస్ విధులను సంస్కరించండి ..**
**ఆర్పీ సీ అధినేత మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేర పరిశోధనను సాధారణ పోలీసులు నుండి వేరు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ప్రభుత్వాలకు సూచించారు. నిఘా వ్యవస్థలు నేర సమాచారాన్ని సేకరించటంలో నైపుణ్యతను కోల్పోతున్నారని, సమాజంలో మత్తు ప్రధార్ధాలు, నకిలీ సరుకుల ముఠాల అక్రమాల ప్రమాదాలను గుర్తించటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. నిఘా విభాగాల్లో పని చేస్తున్న కొంతమంది దిగువ స్థాయి వారికి సరైన అక్షర విజ్ఞానం తో పాటుగా అందుబాటులో ఉన్నటు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఉపయోగిం చుకో వటం చేత కావటంలేదు. స్థానిక సమాచారాన్ని లౌక్యంగా స్నేహ బావంతో రాబెట్టుకునే వద్ద కూడా అహం తో విలువైన సమాచారాన్ని సేకరించలేక పోతున్నారు. శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత గలది నిఘా విభాగం అని మరిచిపోతున్నారు. కేవలం జీతం కోసమే పని చేస్తున్నట్టుగా విధులు నిర్వహించడం బాధాకరమని , చేసే పనిలో సోషల్ రెస్పాన్సిబులిటీ కనపడక పోవటం బాధాకారం . పౌరులకు, సమాజానికి ఎంతో బాధ్యతగా రక్షణ కల్పించాల్సిన విభాగాల్లో నిఘా విభాగం అత్యంత కీలకమైనదని వీరు మరువ కూడదు.నిఘా విభాగాల అజగ్రత్త, నిర్లక్ష్యం కారణంగా జరిగే నేరాలు, ఘోరాలు యాదేచ్చగా జరుగుతున్నాయని, అందుకు సంబందించిన రక్షణపై నిఘా విభాగలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం అశ్యాస్పందంగా బావించాలి . నిఘా విభాగాల్లో విధులు నిర్వహించే వారు హాజరు పట్టికకు ఇచ్చే ప్రాధాన్యత సామర్ధ్యనికి ఇవ్వకపోవటం దురదృష్టం,నిఘా సంస్థలకు ప్రభుత్వాలు సహకరిస్తే ఏ ఒక్క నేరం కూడా జరగని విధంగా దమ్ము చూపించే దృదమైన సత్తా మన నిఘా వ్యవస్థల వద్ద వున్నప్పటికి రాజకీయ అవినీతి కాలుష్యంతో నిఘా వ్యవస్థలకు గ్రహణం పట్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.

# తూ. గో జిల్లా సబ్ కలెక్టర్ ఆర్.కృష్ణ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలసినలిపెందుర్తి అభిరామ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సబ్ కలెక్టర్ ఆర్.కృష్ణయ్యను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్( పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

నియోజకవర్గంలోని పలు అంశాలపై సబ్ కలెక్టర్ తో అభిరామ్ చర్చించారు.

# విజ్ఞానవంతుడు పేరాబత్తులకు పట్టం కడదాం

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**
**బార్ అసోసియేషన్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి విజ్ఞాన వంతుడైన పేరాబత్తుల రాజశేఖరానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.ఈ మేరకు సోమవారం ఆయన జిల్లా కోర్టు ఆవరణలోని ది రాజమండ్రి బార్ అసోసియేషన్ హాల్లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం మంచి ఆలోచనపరులని, నిరుద్యోగుల సమస్యల పట్ల గళం వినిపిస్తారని పేర్కొన్నారు.కూటమి అభ్యర్ధి పేరాబత్తుల విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని..క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని న్యాయవాదులను కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాకు సహకరించవద్దు.. డిఎస్పీ సాబాజ్ అహ్మద్

**అరకులోయ. విశ్వం వాయిస్ న్యూస్:** :గంజాయి అక్రమ రవాణాకు ఎవరు సహకరించ వద్దని పాడేరు డిఎస్పీ ఎస్. సాబాజ్ అహ్మద్ అన్నారు. ఆయన ఆదివారం అల్లూరి జిల్లా హు కుంపేట మండలంలోని బూర్జ పంచాయతీ పరిధిలోని బూర్జ, మజ్జివలస గ్రామాల్లో పర్య టించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ గంజాయి పండించినా, గంజాయి రవాణాకు సహకరించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని యువకులకు వాలీ బాల్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా బెరయ బాప్టిస్ట్ చర్చ్ వార్షికోత్సవ వేడుకలు

**- అలరించిన గిరిజన సంప్రదాయ నృత్యాలు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రైస్తవుల జీవన విధానం ఆదర్శంగా ఉండాలని , శాంతి బోధనలు సమాజానికి అవసరమని పల్నాడు జిల్లా అంగలూరు బైబిల్ ఎక్స్ పోషిటర్ రాజేంద్ర అన్నారు. ఎటపాక మండలం పూసుగూడెం బేరయా బాప్టిస్ట్ ప్రార్థన మందిరం పదో వార్షికోత్సవ వేడుకలు వ్యవస్థాపకుడు జె.భీమయ్య ఆధ్వర్యంలో సోమవారం సందడిగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాజేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిపించడంలో పాస్టర్లు కీలకంగా పనిచేయాలన్నారు. హింసాత్మక వాతావరణం తొలగించడానికి బైబిల్ మాటలు ఉపయోగ పడతాయన్నారు. ఇందులో భాగంగా ఏసుక్రీస్తు పాటలకు యువత గిరిజన సంప్రదాయ నృత్యాలు చేస్తూ అలరించారు.

ఇందులో భాగంగా గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎటపాక పాస్టర్లు ఫెలోషిప్ అధ్యక్షుడు ఎజ్రా సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో గాయకుడు జయ ప్రకాష్, పాస్టర్ పీటర్ సింగయ్య, బాబు, కాక బాబు, రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చతిస్గడ్‌లో బంద్ ప్రకటించిన మావోయిస్టులు

**ఆంధ్ర పోలీసులు అలర్ట్**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చత్తీస్గడ్ లో మావోయిస్టులు సంపూర్ణ బంద్ కి పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆంధ్ర ఏజెన్సీ ప్రాంతంలోని చింతూరు, వీ ఆర్ పురం, కూనవరం, యేటపాక పోలీస్ స్టేషన్ల సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ మేరకు చింతూరు యస్ ఐ రమేష్ స్టేషన్ పరిధిలోని ఉన్న రాజకీయ నాయకులందరిని అప్రమత్తం చేసి నోటీసులు జారీ చేశారు. అంతేగాక విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం వైపు వెళ్లే బస్సులు వాహనాలన్నిటిని కూనవరం వైపు మళ్ళించారు. బందు సందర్భంగా అల్లిగూడెం వెళ్లే బస్సును రద్దు చేసినట్లు తెలిపారు. కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బంద్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం దాన్యం కొనుగోలు నిలిపివేయడం దారుణం

**- వైసిపి రైతు తరుపున పోరాటం చేస్తుంది**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పి, ఇంకా చాలామంది రైతులు దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం దారుణమని వైఎస్ఆర్సిపి రైతు విభాగం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వ్యవసాయశాఖ అధికారి మల్లికార్జునరావుకు వైసిపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సుమారు 17వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 13వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందని, ఇంకా రైతుల వద్ద 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పైబడి ఉందన్నారు.

ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతుల పక్షాన వైసీపీపార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని త్వరగా అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు తోరాటి శ్రీను, కో ఆప్షన్ నెంబర్ ప్రవీణ్, ఉప సర్పంచ్ నేతుల చిన్ని, చిక్కిరెడ్డి భాస్కర్ పాల్గొన్నారు.



**అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న వాహనాలను**

# అదుపులోకి తీసుకున్న తహసీల్దార్

## లిటిప్పర్, ప్రోక్లెయిన్ సీజ్





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చుటూరు గ్రామం వద్ద సోమవారం తెల్లవారు జామున అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయు నీ తరలిస్తున్న వాహనాలను చింతూరు తహసీల్దార్ చిరంజీవి అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని చూటూరు గ్రామం వద్ద నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లారాయుని ప్రోక్లైన్ సహాయంతో టిప్పర్ లారీ లో లోడ్ చేసి అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో వారికి వచ్చిన సమాచారం మేరకు తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో వెళ్లి తరలిస్తున్న టిప్పర్ ను అలాగే ప్రొక్లెయిన్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడ్డ వాహనాలను సీజ్ చేసి ఏ డీ మైన్స్ వారికి కేసు రాసి పంపుతున్నట్లు తెలిపారు.

దీనికి సంబంధించిన కేసును ఏ డీ మైన్స్ వారు కేసు నమోదు చేసి వారే జరిమానా విధిస్తారు అని తెలిపారు.అప్పటి వరకు వాహనాల మా ఆధీనంలోనే ఉంటాయని ఆయన వివరించారు.

# సమస్యలను కోసం పోరాడే పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

**-కూనవరం సి. పి. ఏం పార్టీ**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం లో ఉభయ గోదావరి పట్టా భద్రుల ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని పట్టభద్రులను కలిసి సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం చేసే రాఘవులను గెలిపించాలని అన్నారు. ఉచిత, వ్యర్థ హామీలను నమ్మకుండా నిరుద్యోగుల పక్షాన పోరాడే వాళ్ళను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం నుండి ప్రవేశ పెట్టిన అభ్యర్థులు మళ్ళీ ప్రభుత్వం లో కలుస్తారని కాని పిడిఎఫ్ ఎమ్మెల్సీ లు మాత్రం నిరుద్యోగులు పక్షాన ఉంటారని గుర్తు చేసారు. అందుకే అవినీతి మచ్చ లేని పిడిఎఫ్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, మండల కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బురుగూడెం లో పూరిల్లు దగ్ధం





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోనీ బురగూడెం గ్రామానికి చెందిన మదకం రామ్మూర్తి కి చెందిన పురిల్లు సోమవారం అగ్నికి ఆహుతి అయ్యి దగ్ధం అయ్యింది.ఇంట్లో ఎవరు లేని సమయంలో నిప్పు అంటుకొని ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతి అయి ఇల్లు మొత్తం కాలిపోయింది చుట్టూ పక్కల వారు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు లోకి తీసుకువచ్చారు.ఈలోపే ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది.పూర్తిగా దగ్ధం అవ్వడంతో కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు.

# పురుషోత్తపట్నంలో అష్టలక్ష్మి యాగం పోస్టర్ ఆవిష్కరణ

**గుండాల ఎంపీటీసీ రామిరెడ్డి , సర్పంచ్ ఆదినారాయణ చేతుల మీదుగా**
**మార్చి 12 నుండి 23 వరకు జరగనున్న అష్టలక్ష్మి యాగం**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఎటపాక మండల పరిధిలోని పాత గుండాల గ్రామంలో జరగనున్న అష్టలక్ష్మి యాగం కరపత్రాల ఆవిష్కరణ పురుషోత్త పట్నం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి , పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ చేతుల మీదుగా రామాలయం ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం చేసే ఈ బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో మహి ళలు, పిల్లలు, జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి అష్టలక్ష్మి యాగం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాప కాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథాచారి స్వామీజీ మాట్లాడుతూ మహిళల కొరకు, సుమంగళి యాగం, కుంకుమార్చన, విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంత ేకాకుండా ప్రతిరోజు యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చునని భక్తులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథాచారి స్వామీజీ, రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ నక్క భాస్కరరావు, కుందూరు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, అన్నెం ఏడుకొండలరెడ్డి, సారెడ్డి ఏడుకొండలురెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, మద్దినేని శేఖర్ బాబు, పుట్టి వెంకటేశ్వరరావు, పురుషోత్తపట్నంలో ఉన్న మహిళలు, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేందర్, భద్రాచలంలోని శాంతినగర్ అష్టలక్ష్మి వైభవ దీపిక మహిళలు పాల్గొన్నారు.

# తమిళ యంగ్ హీరోతో మైత్రీ మూవీ మేకర్స్ సినిమా



మంచి అభిరుచి గల నిర్మాణ సంస్థగా మైత్రీ మూవీ మేకర్స్ పేరు పొందింది. శ్రీమంతుడు సినిమాతో తమ జర్నీని మొదలుపెట్టిన నిర్మాతలు అతి తక్కువ కాలంలోనే మంచి నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఉన్న పెద్ద నిర్మాణ సంస్థల్లో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ కూడా ఒకటి. ఆ బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే అందరి దృష్టి దానిపైనే ఉంటుంది. దాదాపు తెలుగులోని స్టార్ హీరోలందరితో సినిమాలు చేసిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ రీసెంట్ గా పుష్ప2 తో నెక్ట్స్ లెవెల్ హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద పుష్ప2 చేసిన హడావిడి, హంగామా అంతా ఇంతా కాదు. ఈ సినిమా తర్వాత మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ స్థాయి మరికొంచెం పెరిగిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఓ వైపు సినిమాలను నిర్మిస్తూనే మరోవైపు డిస్ట్రిబ్యూషన్ లో కూడా మైత్రీ సంస్థ దూసుకెళ్తుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళంలో, హిందీలో కూడా తమ సంస్థను వ్యాపింపచేస్తున్నారు మైత్రీ నిర్మాతలు నవీన్, రవి శంకర్. ఇప్పటికే తమిళంలో అజిత్ తో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తీస్తున్న మైత్రీ, హిందీలో సన్నీ డియోల్‌తో జాత్‌ను నిర్మిస్తుంది. ఆల్రెడీ అజిత్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మైత్రీ సంస్థ ఇప్పుడు తమిళంలో ఓ యంగ్ హీరోతో సినిమా చేయనుంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా ఓ సినిమాను చేస్తున్నట్టు మైత్రీ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్ అనౌన్స్ చేశారు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన 20 రోజుల షూటింగ్ కూడా పూర్తైందట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తో పాటూ టైటిల్ ను రివీల్ చేయనున్నామని, ప్రదీప్‌తో చేయబోయే కథ ఎంతో అద్భుతంగా ఉంటుందని నిర్మాత రవి తెలిపారు. ఇది కాకుండా మైత్రీ బ్యానర్‌లో ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులు సెట్స్‌పై ఉన్నాయి.

# విశ్వక్ నెక్ట్స్ ప్లానింగ్ ఎలా ఉందంటే..



డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలనే చేస్తున్నప్పటికీ విశ్వక్‌కు ఈమధ్య లక్కు కలిసి రావడం లేదు. చివరగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో బాక్సాఫీస్ వద్ద కాస్త హడావుడి చేసిన విశ్వక్ ఆ తరువాత పెద్దగా మెప్పించలేకపోయాడు. ఇక 'లైలా' సినిమా తర్వాత విశ్వక్‌సేన్ తన కెరీర్‌లో కొత్త ప్లాన్‌తో ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడింది. సాధారణంగా ఏ హీరోకైనా ఒకటి రెండు డిజాస్టర్లు సహజమే. కానీ 'లైలా' మీద వచ్చిన నెగటివ్ రివ్యూలు, కంటెంట్‌పై వచ్చిన విమర్శలు అతని మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో ఇప్పుడు అతనికి ఉన్న అవకాశాలను గట్టిగా ఉపయోగించుకోవడం తప్పనిసరి. ప్రస్తుతం విశ్వక్ చేస్తున్న ప్రాజెక్ట్స్‌లో 'ఫంకీ' చాలా కీలకం. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. దర్శకుడు అనుదీప్ కెవి, 'జాతిరత్నాలు'తో బ్లాక్‌బస్టర్ అందుకున్నప్పటికీ, ఆ తర్వాత తీసిన 'ప్రిన్స్' సినిమా ఆశించిన స్థాయిలో నిలవలేదు. దీంతో ఇప్పుడు ఈ సినిమాతో ఆయనకు కూడా మరో అవకాశం లభించనుంది. అసలైతే ఈ ప్రాజెక్ట్ మొదట మాస్ మహారాజా రవితేజ కోసం అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల భాను భోగవరపు ప్రాజెక్ట్‌ను దక్కించుకోగా, ఈ సినిమా విశ్వక్‌సేన్‌కు వెళ్లింది. ఈ ప్రాజెక్ట్ రెండు కారణాల వల్ల విశ్వక్‌కి కీలకం. మొదటిది, అనుదీప్ టైమింగ్‌కి తగ్గట్టుగా సినిమాను మాస్ ఆడియన్స్‌కు కనెక్ట్ చేసేలా చేయడం. రెండవది, తన మీద వచ్చిన నెగటివిటీకి సమాధానం ఇవ్వడం. 'ఫంకీ'లో కథ కరెక్ట్‌గా ఉంటే, ప్రేక్షకులు అందరికీ ఇది మంచి కంబ్యాక్ అవుతుందని భావిస్తున్నారు. హీరోయిన్‌గా కృతిశెట్టిని ఎంపిక చేసే అవకాశం ఉందని టాక్. ఈ సినిమాతో ఆమె కూడా మళ్లీ టాలీవుడ్‌లో హిట్ కొడుతుందా? అనేది ఆసక్తిగా మారింది.

# ఆమె మళ్ళీ వచ్చింది !

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఎస్ఎస్ఎంబి29 గురించి ప్రతిరోజూ ఏదో ఒక కొత్త అప్డేట్ వస్తూనే ఉంది. ఈసారి కథానాయిక ప్రియాంక చోప్రా హైదరాబాద్‌లో అడుగు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న ప్రియాంక, చాలా కాలం తర్వాత ఓ భారీ తెలుగు చిత్రంలో నటించనుండటంతో ఆసక్తి నెలకొంది. ఇటీవల ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన వీడియోను షేర్ చేశారు. ఇక ఆమెను ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కూడా మీడియా స్పాట్ చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. తమ్ముడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకలకు బ్రేక్ తీసుకున్న ప్రియాంక, ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మళ్లీ హైదరాబాద్‌లో కనిపించారు. ఇప్పటికే జనవరిలో సినిమా వర్క్ మొదలైంది. ఆ సమయంలో వర్క్ షాప్ తో పాటు పూజా కార్యక్రమాలు జరిగాయని టాక్. ప్రియాంక కూడా ఆ లాంచ్ వేడుకలో పాల్గొంది. అనంతరం ఆమె సోదరుడి వివాహం కోసం బ్రేక్ తీసుకొని మళ్ళీ రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన మరొక షెడ్యూల్ ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో మహేష్‌బాబు, ప్రియాంక చోప్రాపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పాన్ వరల్డ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను నిర్మాత నారాయణ సుమారు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు నానా పాటేకర్, మలయాళ స్టార్ ప్రిత్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషించనున్నారని తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు జక్కన్న క్యారెక్టర్లపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కనీసం షూటింగ్ స్టార్ట్ అయ్యింది అనే విషయంలో కూడా వివరణ ఇవ్వలేదు. మహేష్‌బాబు సరసన ప్రియాంక నటించడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఇద్దరి జోడీ తెరపై ఎలా ఉంటుందనేది అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాజమౌళి ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్నారు. అడ్వెంచర్, యాక్షన్ మిశ్రమంగా ఉండే ఈ సినిమా గ్లోబల్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందుతోంది. ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి అప్డేట్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. మొత్తానికి ప్రియాంక హైదరాబాద్ చేరుకోవడంతో ఎస్ఎస్ఎంబి29 తాజా షెడ్యూల్ మరింత ఆసక్తికరంగా మారింది. మహేష్, రాజమౌళి, ప్రియాంక, నానా పాటేకర్, ప్రిత్వీరాజ్ వంటి స్టార్ కాస్టింగ్‌తో ఈ సినిమా పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా రికార్డులు తిరగ రాయడం ఖాయంగా కనిపిస్తోంది.



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు విజయవంతం చేసిన అధికారులందరికీ ధన్యవాదాలు

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఫిబ్రవరి 17 అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు పది రోజులు పాటు దిగ్విజ యంగా నిర్వహించి విజయ వంతం చేసిన అధికారులందరికీ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లాస్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నందు ఉత్సవాల నిర్వహణ తీరు, అభిప్రాయాలను గమ నించిన లోటుపాట్లలు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలను గూర్చి జిల్లా స్థాయి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.సత్యనారాయణ తమ అభిప్రాయం తెలుపుతూ పది రోజులపాటు ఒక యజ్ఞం మాదిరిగా జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలోని జిల్లా అధికారుల బృందం సమన్వ యంతో పోషించిన పాత్ర అద్భుతమని పేర్కొ న్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించి నందుకు జిల్లా అధికారులను అభినందించారు. డ్రోన్ సర్వే లెన్స్ సహాయంతో ఉత్సవా లను ఇన్ పాయింట్ గా పర్యవేక్షిస్తూ తప్పిపోయి న భక్తులను ఎప్పటికప్పు డు పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా వారి బంధువులకు చేర్చడంతో పాటు భక్తులందరూ స్వామి వారి కల్యాణోత్సవం రథోత్సవం చక్ర స్నానం తెప్పోత్సవాలను తిలకించడంతో పాటుగా స్వామివారి దర్శనాన్ని చేసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించి సంతృ ప్తిని వ్యక్తం చేశారన్నారు. సూచనలు తెలుపుతూ బీచ్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి శాశ్వత ప్రాతిపదికన మరుగు దొడ్లు, ఆలయ ప్రాంగణం వద్ద సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో వసతి గృహాలను నిర్మిస్తే భక్తులకు అన్ని వేళలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. శాశ్వత ప్రాతిపదికన సత్రాలకు విచ్చేసిన భక్తులకు సిఎస్ఆర్ నిధుల ద్వారా తాగునీటి వసతులు కల్పించాలని, ప్రజా ప్రతినిధులకు ఒక బ్లాక్ ను కల్యాణోత్సవం కి తిలకిం చేంచి వీలుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బిఎల్ ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్ దేవరకొండ అఖిల, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, జిల్లాస్థాయి అధికారులు డీఎస్పీలు మురళీకృష్ణ ప్రసాదు పీడీలు శివశంకర్ ప్రసాద్ ఎస్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పేరాబత్తుల విజయమే

# అంతిమ లక్ష్యంగా విస్తృత ప్రచారం

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే అంతిమ లక్ష్యంగా కూటమి శ్రేణులంతా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ, రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులతో కలిసి మంత్రి సుభాష్ సోమవారం గ్రామ గ్రామాన విస్తృత పర్యటన చేపట్టారు. ఈ పర్యటన ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. రామచంద్రపురం నియోజవర్గంలోని చోడవరం, మాలపాడు, అంబికాపల్లి అగ్రహారం, యనమదల, నరసాపురపు పేట, ఓదూరు,అన్నయ్య పేట,ద్రాక్షారామ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టి పట్టభద్రులైన ఓటర్లను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. విద్యా వంతుడు, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ద్రాక్షారామ,అన్నయ్య పేట గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యావంతులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలన్నారు. నిరుద్యోగం



నిర్మూలన దిశగా స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఏపీ పేరుతో సుమారు 7 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం ద్వారా 4 లక్షలకు పైగా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి కోసం క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ఓటర్లను చైతన్య పరచాలని సూచించారు.గత సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్ కంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత ఎక్కువ రావాలని ఆకాంక్షించారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞులైన ఓటర్లు అభివృద్ధిని చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వండిన మాంసం, గుడ్లు తినడం వల్ల బర్డ్ ఫ్లూ వ్యాధి రాదు

**- మటన్, చేపలు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు - ఆర్డీవో శ్రీకర్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట జిల్లాలో ఎక్కడ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని ఆర్డీవో శ్రీకర్ అన్నారు. కొత్తపేట ఆర్డీవో ఆఫీసులో డివిజన్ పరిధిలో పశు సంవర్ధక శాఖ అధికారులు, కోళ్ల పెంపకం దారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా పశుసంవర్ధక శాఖ తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు ఆయనకు వివరించారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ జిల్లాలో ఎక్కడా లేదని ముందస్తు చర్యలలో భాగంగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేసి కోళ్ల ఫాంలలో ఏమైనా కోళ్ళ మరణాలు సంభవిస్తున్నాయా లేదా అని ప్రతిరోజు ఆరా తీస్తున్నామని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. కోళ్ల పెంపకందారులు అందరూ కోళ్ల ఫాంలలోకి ఇతరులను అనుమతించవద్దని, కోళ్ల ఫారంలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మన జిల్లాల్లో బర్డ్ ఫ్లూ లేదని ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వండిన మాంసము, గుడ్లు తినడం వల్ల వ్యాధి రాదని చెప్పారు. దీనిని ఆసరాగా తీసుకొని గొర్రె, మేక మాంసం, చేపలను అధిక ధరలకు అమ్మిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సి హెచ్.వెంకట నారాయణ, పశుసంవర్ధక శాఖ వైద్యులు యస్. ఉమా మహేశ్వర రెడ్డి, అనిత, ఎల్. విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com